జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :81 పేజీలు 8 వెల : 5 గురువారం 11 డిసెంబర్ 2025






## గ్లోబల్ సమ్మిట్‌తో ఊహించని విధంగా పెట్టుబడులు

పేరెన్నిక గన్న కంపెనీలతో పలు ఒప్పందాలు

ముందస్తు కార్యక్రమాలతోనే రాహుల్, ఖర్గేలు రాలేదు

త్వరలోనే పార్టీ పదవుల భర్తీని పూర్తి చేస్తాం


మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



## ఆర్టీసికి 65 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు

కాలుష్య నివారణ లక్ష్యంగా కృషి

బస్సులను ప్రారంభించిన మంత్రి పొన్నం



# ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు

అప్పల రీ షెడ్యూల్‌తో వడ్డీ భారం తగ్గే ఛాన్స్

వృద్ధిరేటు పెంచేందుకు అవసరమైన చర్యలు

గతేడాదితో పోలిస్తే 32 శాతం మేర పెరిగిన ధాన్యం కొనుగోళ్లు

ఉన్నతాధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు

మొత్తం 2,606 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రొక్యూర్‌మెంట్ పక్రియ జరుగుతున్నదని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల వద్ద 7.89 కోట్ల గోనె సంచులను రైతులకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలోనే రూ.4,085 కోట్ల మేర చెల్లింపులు జరిపినట్లు పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు వివరించారు.

## 15లోగా స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకోవాలి

### అధికారుల ఆదేశాలు జారీ

అమరావతి: క్యూ ఆర్ కోడ్‌తో ఉన్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను ఈ నెల 15లోగా తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.గడువులోగా తీసుకోకపోతే మిగిలిన కార్డులను కమిషనరేట్‌కు తిరిగి పంపిస్తారని అధికారులు స్పష్టం చేశారు. దీంతో పలువురు రేషన్ కార్డుదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని.. కార్డులు కావాల్సిన వాళ్లు దగ్గరలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో రూ.200 చెల్లించి.. తమ పూర్తి అడ్రస్ ఇచ్చి దరఖాస్తు చేసుకుంటే సరిపోతుందని అధికారులు తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యతనిస్తోంది. రేషన్ కార్డులు, రైస్ పంపిణీ విషయంలో కొత్త సంస్కరణలు తీసుకొస్తోంది. ముఖ్యంగా రేషన్ పంపిణీ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకత కోసం స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తెచ్చింది. క్యూఆర్‌తో కూడి స్మార్ట్ రేషన్ కార్డులను ఆగస్టు నుంచీ పంపిణీ చేస్తోంది. అయితే.. చాలామంది ఇప్పటివరకు ఈ కార్డులను తీసుకోలేదు. దీంతో ఈనెల 15 లోగా కార్డులు తీసుకోవాలని ప్రభుత్వం డెడ్ లైన్ విధించింది. స్మార్ట్ కార్డులను కమిషనరేట్ నుంచి నేరుగా ఇంటి అడ్రస్‌కు పంపుతారు. ఇదిలా ఉండగా.. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో డీలర్ల వద్ద ఉన్న రేషన్ కార్డుల్లో మృతిచెందిన వారు, వలస వెళ్లినవారి కార్డులు అలాగే మిగిలిపోయాయని అధికారులు చెప్పారు. వారి పూర్తి వివరాలు సేకరిస్తున్నామని.. త్వరలో ఆయా స్మార్ట్ కార్డులను పరిశీలించి రద్దు చేస్తామన్నారు. రేషన్ డీలర్.. స్మార్ట్ కార్డుని స్కాన్ చేయగానే లబ్దిదారుడి కుటుంబానికి సంబంధించి పూర్తి వివరాలు, ఫొటోలతో పాటు అడ్రస్, రేషన్ దుకాణా వివరాలు వస్తాయి. బయోమెట్రిక్ పనిచేయకపోతే ఐరిస్ ద్వారా స్కాన్ చేస్తారు.

## రెండు లక్షల 50 వేల కోట్లు అప్పులు



కూటమి ప్రభుత్వ అప్పులపై శ్వేతపత్రం

మండలి ప్రతిపక్ష నేత బొత్స డిమాండ్

విజయనగరం: కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చాక చేసిన అప్పులను వేటికి ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. బుధవారం విజయనగరంలోని జిల్లా వైఎస్సార్సీపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల 50 వేల కోట్లు అప్పులు చేశారని అప్పులను వేటికి ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలనీ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయడం దుర్మార్గమన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు వైద్య విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించాలంటే ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. ప్రజలు విద్యావేత్తలు, యువత అందరూ స్వచ్ఛందంగా వచ్చి ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటికరణ కాకుండా సంతకాలు చేశారన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటుపరం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అవినీతి స్వార్థం వారి తాబేదారులకు ఆదాయం కల్పించే మార్గంగా ఎంచుకుందని పేద ప్రజల కోసం కాదన్నారు. ప్రైవేట్ వైద్య కళాశాల వల్ల లాభం చేకూరుతుందని కూటను ప్రభుత్వం చెప్పడాన్ని మండిపడ్డారు. దీనిపై ఈ నెల 18న రాష్ట్ర గవర్నర్ ను కలిసి కోటి సంతకాలను సేకరణ పత్రాలను అందజేస్తామన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో 17 మెడికల్ కళాశాలకు 8000 కోట్లు అవసరమని ఇప్పటికే 1800 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, మిగతా 6500కోట్లు ఖర్చు పెడితే 17 కళాశాలలో ప్రభుత్వ ఆధీనంలో ఉంటాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 18 నెలల కాలంలో 2,50,000 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని ఆ ఖర్చులకు దేనికి ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని అన్నారు.

## గ్రామాల్లో సర్పంచ్‌ల ఇష్టానుసారం

### చర్యలకు డిప్యూటి సిఎం ఆదేశం



అమరావతి: పంచాయతీరాజ్ సిబ్బంది విషయంలో పలువురు సర్పంచ్‌లు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారంపంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు సిబ్బందితో మాటా మాంతీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారంటూ పవన్ దృష్టికి పంచాయతీ రాజ్ సిబ్బంది తీసుకెళ్లారు. నెలంతా కష్టపడి పని చేసినా జీతాలు, బిల్లుల విషయంలో కొన్ని చోట్ల సర్పంచ్‌లు ఇబ్బందులు పెడుతున్నారని.. సకాలంలో సంతకాలు చేయకపోవడంతో జీతాలు కూడా అందడం లేదని తెలియజేశారు. సర్పంచ్‌లు చెప్పిన విధంగా పంచాయతీ సెక్రటరీలు పని చేస్తూ సిబ్బందిని, కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని పంచాయతీ రాజ్ సిబ్బంది పవన్‌కు తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం.. నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్న సర్పంచ్‌ల జాబితా సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక నుంచి పని చేసిన వారికి ఎక్కడా జీతాలు ఆగకుండా సకాలంలో అందేలా చర్యలు ఉంటాయని హామీ ఇచ్చారు.

## విశాఖలో జెన్ జెడ్ పోస్టాఫీస్

విశాఖపట్నం: నేటి తరం యువతను పోస్టాఫీస్‌కు కనెక్ట్ చేసేలా విశాఖలోని ఏయూలో జెన్ జెడ్ పేరుతో పోస్ట్ ఆఫీస్ ప్రారంభమైంది. జెన్ జెడ్‌లో ఫ్రీ వైఫై సౌకర్యం, టెలివిజన్, సృజనాత్మకమైన ఆలోచనలు వ్యక్తం చేసేలా రూపకల్పన చేశారు. పోస్టాఫీస్ సేవలను క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి సులభంగా తెలుసుకోవచ్చు. నేటితరం యువతకు మరింత చేరువకావాలనే ఉద్దేశంతో జెన్ జెడ్ పోస్టాఫీస్‌ను ఏర్పాటు చేశామని పోస్టుమాస్టర్ సతీష్ వెల్లడించారు.

# నేడే తొలివిడత పంచాయితీ పోరు

గ్రామాల్లో భారీగా బందోబస్తు ఏర్పాటు

ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్

మధ్యాహ్నమే ఓట్ల లెక్కింపు...ఫలితం ప్రకటన

వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

2లో..

ఎన్నికల నిర్వహణకు సర్వసిద్ధం

తొలి విడతలో మొత్తం 189 మండలాలు

4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు

రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు

తొలి విడతలో ఓటేయనున్న 56,19,430 మంది ఓటర్లు





# ఉస్మానియా వర్సిటీకి మహర్దశ

వెయ్యికోట్లు విడుదలకు సిఎం రేవంత్ అంగీకారం

వెంటనే విడుదలకు విద్యాశాఖ ఉత్తర్వులు

అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధికి కంకణం

తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియాదే కీలకం

ధైర్యంతో కాదు...గుండెనిండా ప్రేమతో ఇక్కడికి వచ్చా

చదువు రాకున్నా..చదువు విలువ తెలిసినోడిని

ఉస్మానియా సభలో సిఎం రేవంత్ భావోద్వేగ ప్రసంగం

2లో..

# ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు



అమరావతి: ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు, చేర్పులు జరగాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి శాఖ చేసిన పనులన్నీ తన వద్ద రికార్డు రూపంలో ఉన్నాయని చెప్పారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌వోడీల సదస్సు నిర్వహించారు. వృద్ధిరేటు పెంపునకు తీసుకోవాల్సిన అంశాలు, అమలు ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని దిశానిర్దేశర చేశారు. అధిక వడ్డీలతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని.. అప్పులు రీ షెడ్యూల్ అయితే వడ్డీ భారత తగ్గుందని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏడాదికి రూ. 7 వేల కోట్లు ఆదా అవుతుందని ఆయన వివరించారు. కేంద్ర నిధులను ఖర్చు పెట్టండి.. యూసీలు ఇవ్వండని వారిని కోరారు. ఫైళ్లళ్లైను పెండింగులో పెట్టొద్దని మంత్రులు, ఉన్నతాధికారులకు సూచించారు. పని తీరు మెరుగు పరచుకోవాలంటూ వారికి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశంచేశారు. అనంతపురం వేరుశనగ రైతులకు దేశంలోనే తొలిసారి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం. ఆ జిల్లాలో కరవు తీర్చేందుకు ఇజ్రాయెల్ సాంకేతికతను పరిశీలించాం. రాయలసీమలో పశువులకు గడ్డి కూడా దొరకని పరిస్థితి ఉండేది. అనంతపురం జిల్లాలో నాణ్యమైన వేరుశనగ పండేలా చర్యలు చేపట్టాం. అన్నా హజారే, రాజేంద్రసింగ్ స్ఫూర్తితో జలసంరక్షణ చేపట్టాం. రాయలసీమలో ఇప్పుడు భూగర్భజలాలు పైకి వచ్చాయి. భూగర్భజలాలు 3 మీటర్లకు చేరితే ఖర్చుపెట్టే బ్జడెట్ తగ్గుతుంది. సౌరశక్తి వినియోగించుకుంటే విద్యుత్ డిమాండ్ బాగా తగ్గుతుంది. ఈ ఏడాది కరెంట్ ఛార్జీలు పెంచం. దేశంలో ఇండస్ట్రియల్ పార్కులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం మనదే' అని చంద్రబాబు అన్నారు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. 23 జిల్లాల్లో ఇప్పటి వరకూ 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు వివరించారు. గతేడాదితో పోలిస్తే 32 శాతం మేర ధాన్యం కొనుగోళ్లు పెరిగాయని

ఈ సందర్భంగా తెలిపారు. మొత్తం 2,606 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రొక్యూర్‌మెంట్ ప్రక్రియ జరుగుతున్నదని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల వద్ద 7.89 కోట్ల గోనె సంచులను రైతులకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలోనే రూ.4,085 కోట్ల మేర చెల్లింపులు జరిపినట్లు పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఈ ఏడాది మొత్తంగా 50.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్న ఈ సమీక్షా సమావేశంలో వివరించారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తోపాటు వ్యవసాయ, పౌరసరఫరాలు, ఆర్థిక శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో వివిధ శాఖలపై ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు, కార్యదర్శులు, పలు విభాగాల అధిపతుల పాల్గొన్నారు.

# గ్లోబల్ సమమిట్‌తో ఊహించని విధంగా పెట్టుబడులు



హైదరాబాద్: గ్లోబల్ సమ్మిట్‌తో ఊహించని స్థాయిలో తెలంగాణకు పెట్టుబడులు వచ్చాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు. పేరుగాంచిన కంపెనీలతోనే తమ ప్రభుత్వానికి ఒప్పందాలు జరిగాయని వివరించారు. ముందు కొన్ని కార్యక్రమాలు ఫిక్స్ కావడంతో ఏఐసీసీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే ,రాహుల్ గాంధీ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రాలేకపోయారని తెలిపారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ చిట్‌చాట్ చేశారు. తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము తమకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. శ్వేతపత్రం అంటే బీఆర్ఎస్‌కు భయమని ఎద్దేవా చేశారు మహేశ్ కుమార్ గౌడ్. ఫ్యూచర్ సిటీ భవిష్యత్‌లో గొప్పగా ఉంటుందని తెలిపారు. త్వరలో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్‌లు భర్తీ చేస్తామని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. టీపీసీసీ నియామకం జరిగిన రోజే డీసీసీలతో మినహా అన్ని పోస్టులు రద్దు అవుతాయని తెలిపారు. ఈనెల చివరి నాటికి కార్పొరేషన్ చైర్మన్‌లు, డైరెక్టర్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పుకొచ్చారు. లంబాడాలకు నాలుగు జిల్లాలకు అధ్యక్షులను నియమించామని తెలిపారు. ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీలో తగిన ప్రాధాన్యం ఉంటుందని వివరించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్ చూడలేక మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. లావాదేవీలలో భాగంగానే కవిత – బీఆర్ఎస్ నేతల మధ్య విమర్శలు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కవిత కారణంగా బీఆర్ఎస్ కబ్జాలు అన్ని బయటకు వస్తున్నాయని విమర్శించారు. కవిత ఆరోపణలపై విచారణ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తాను టీపీసీసీగా చాలా సంతృప్తిగా ఉన్నానని స్పష్టం చేశారు. ఆర్గనైజేషన్ అంటే తనకు ఇష్టమని చెప్పుకొచ్చారు. మీడియాలోనే తనకు డిప్యూటీ సీఎం పదవి ఇస్తున్నారని చెబుతున్నారని.. అప్పుడే మంత్రి పదవి ఇస్తున్నారంటూ కూడా ఊహాగానాలు వస్తున్నాయని తెలిపారు. లోక్‌సభలో ప్రియాంక గాంధీ చాలా బాగా మాట్లాడారని ప్రశంసించారు మహేశ్ కుమార్ గౌడ్. పశ్చిమ బెంగాల్ ఎలక్షన్ కోసం వందేమాతరాన్ని బీజేపీ తెరపైకి తెచ్చిందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జవహర్ లాల్ నెహ్రూను విమర్శిస్తూ జీవితంలో అతిపెద్ద పొరపాటు చేశారని మండిపడ్డారు. నెహ్రూ వల్లే దేశం వెనకబడిందని బీజేపీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వెళ్లాలంటే బయపడ్డారని ఎద్దేవా చేశారు. 1965లో ఇందిరాగాంధీ ఆర్ట్స్ కాలేజీకి వచ్చారని... 60 సంవత్సరాల తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి ఆర్ట్స్ కాలేజీకి వెళ్లడం చరిత్రగా నిలిచిందని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# ఉస్మానియా వర్సిటీకి మహర్దశ




హైదరాబాద్: ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలనే సంకల్పంతో వచ్చానని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలకు ఉస్మానియానే కేంద్రమని అన్నారు. ఎన్నో ఉద్యమాలకు ఇది వేదికగా నిలిచిందన్నారు. ఆధిపత్యానికి వ్యతిరేకంగా తెలంగాణలో అనేక పోరాటాలు వచ్చాయి. నిజాం, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగింది. సామాన్యులైన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య.. దొరలపై పోరాడారు. ఉమ్మడి రాష్ట్రంలో న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఉద్యమాన్ని ఉస్మానియా నుంచే విద్యార్థులు ప్రారంభించారు. గతంలో ఈ వేదిక నుంచే స్వరాష్ట్ర ఆకాంక్షను విద్యార్థులు బలంగా వినిపించారు. పోరాడి సాధించిన రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాయా.. లేదా.. అని ఇక్కడే తెలుసుకోవాలని అనుకున్నానని అన్నారు. బుధవారం ఉస్మానియా వర్సిటీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఓయూకు రూ.1000 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. ఈ నిధులను విద్యార్థులకు అంకితం చేశారు. అలాగే, ఓయూ అభివృద్ధికి రూ.45 లక్షల చెక్కు పూర్వ విద్యార్థులు అందజేశారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ భవనం దగ్గర 'సర్వం సిద్ధం' పేరుతో నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా ఉస్మానియా యూనివర్సిటీ వినిపించిందని తెలిపారు. భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించడానికి ఓయూకు వచ్చానని వివరించారు. గతంలో ముఖ్యమంత్రులను అడ్డుకున్న చరిత్ర ఉందని ప్రస్తావించారు. మీరు ఎందుకు ఓయూకు వెళ్లే ధైర్యం చేస్తున్నారని కొంతమంది తనతో అన్నారని గుర్తుచేశారు. మీరిచ్చే సూచనలు, మేధావులు ఇచ్చే సలహాలతో ఓయూను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. విద్యార్థులకు తమ ప్రభుత్వం అండగా ఉండాలనే ఓ ఆలోచనతో ఇక్కడకు వచ్చానని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ధైర్యంతో కాదని.. విద్యార్థుల గుండెల నిండా ఉన్న అభిమానంతో ఆర్ట్స్ కాలేజీ వద్దకు వచ్చానని వ్యాఖ్యానించారు. తమ ప్రసంగాలు చదువుకొని కాదని.. తన మనసులో ఉన్నది చెప్పాలని ఇక్కడకు వచ్చానని చెప్పుకొచ్చారు. పురాతన యూనివర్సిటీలో ఉస్మానియా ఒకటని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీకి గొప్ప చరిత్ర ఉందని అభివర్ణించారు. ఇక్కడకు రావాలంటే ధైర్యం కాదని.. అభిమానం కావాలని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చదువు లేకున్నా ఆధిపత్యాన్ని సహించరని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఒక చైతన్యం, పౌరుషం ఉంది. ఎందరో ఓయూ విద్యార్థులు రాష్ట్రం కోసం ఆయుధాలతో అడవిబాట పట్టారు. గద్దర్, జార్జిరెడ్డి, పీవీ నరసింహారావు వంటి ఎంతోమంది ప్రముఖులను ఈ యూనివర్సిటీ ఇచ్చింది. బడికి వెళ్లని ఓ పేదింటి బిడ్డ అందెశ్రీ.. జయజయహే తెలంగాణ నినాదాన్ని అందించారు. సమాజానికి ఏ సమస్య వచ్చినా ఈ యూనివర్సిటీ విద్యార్థులు కదం తొక్కారు. రాష్ట్రం ఏర్పడ్డాక ఎవరి ఆస్తిలో వాటా అడగలేదు.. కేవలం స్వేచ్ఛ, సమాన అవకాశాలు మాత్రమే అడిగారు. మీరు ఎదిగేందుకు ఈ ప్రభుత్వం స్వేచ్ఛను ఇస్తుంది. ప్రపంచానికే మీరు దిక్సూచిగా మారాలి. ఎవరి గురించీ రాజకీయ వ్యాఖ్యలు చేయాలనుకోవడం లేదు. కొందరు రెండేళ్లుగా మాట్లాడుతున్నారు. నేను గుంటూరులో చదువుకోలేదు.. గూడుపుఠాణీలు చేయలేను. గుంటూరులో చదువుకున్న వాళ్లు బెంజ్ కారులో వెళ్లి పేదరికం గురించి తెలుసుకుంటారు. గుంటూరు, పుణె, అమెరికాలో చదువుకున్నాం అని ఉపన్యాసాలు ఇవ్వడం ద్వారా ఏం చెప్పాలని అనుకుంటున్నారు? నాకు భాష సరిగా రాకపోవచ్చు.. కానీ పేదవాడిని అర్థం చేసుకునే భాష వచ్చు. పేదవాడి బిడ్డ చదువుకుంటే ఎలాంటి ప్రయోజనం ఉంటుందో నాకు తెలుసు. పేదలు, నిస్సహాయులకు అండగా ఉండేలా చర్యలు చేపడుతున్నాం. నేను ఫాంహౌస్‌లు కట్టించుకోలేదు.. సాధారణంగానే ఉన్నా. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, మీ సోదరుడిగా ఈ ఆర్ట్స్ కాలేజీ ముందు నిలుచున్నా. చరిత్రలో సజీవంగా నిలబడే కార్యక్రమాలు చేయాలని అనుకుంటున్నా. జయజయహే తెలంగాణ గీతం, తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకున్నాం. వర్గీకరణ ద్వారా దళితుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం. జనగణనలో కులగణన చేపట్టి వందేళ్ల సమస్యను పరిష్కరించాం. ప్రభుత్వం దగ్గర పంచేందుకు డబ్బు లేదు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్నారు.. గత పదేళ్లలో ఎవరికైనా ఇచ్చారా? భూములు ఉన్న ఆసాములు కూడా వెనుకబాటుతనంతో బాధపడు తున్నారు. దాన్ని నిర్మూలించాలంటే ప్రతి గ్రామంలో విద్యావకాశాలు పెంచాలి. నాణ్యమైన విద్య, స్కిల్స్‌ను అందించేందుకు కృషి చేస్తున్నాం. విద్య ఒక్కటే

మన ఆత్మగౌరవాన్ని పెంచుతుందన్నారు.

విద్యాలయాల్లో కుల వివక్ష ఉండకూడదనే యంగ్ ఇండియా స్కూల్స్‌లో అందరూ కలిసి చదువుకునేలా చర్యలు చేపట్టాం. డబ్బు ఉన్నవాళ్లు ఎక్కడికి వెళ్లి అయినా చదువుకోగలరు. పేదింటి విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీ నాణ్యమైన విద్యను అందించాలి. మంజూరు చేసిన రూ.1000 కోట్లు డబ్బుగా కాదు.. భవిష్యత్తు తరాలకు పెట్టుబడిగా చూస్తున్నాం. ఉత్తుత్తి మాటలు చెప్పను.. మన చేనుకి చీడ పడితే ఏ మందు కొట్టాలో నాకు తెలుసు. నాకు ఇంగ్లీష్ రాదని వాళ్లు అనుకుంటున్నారు. చైనాకు కూడా ఆ భాష రాదు.. కానీ ఆ దేశం ప్రొడక్షన్ నిలిపివేస్తే అమెరికా కూడా విలవిలలాడుతుంది. భాష కేవలం కమ్యూనికేషన్ కోసం మాత్రమే.. అది నాలెడ్జ్ కాదు. రాష్ట్రానికి ఓయూ గుండెకాయ లాంటిది. సమస్యల మీద కొట్లాడతానంటే నేను వద్దు అనను. రాజకీయ పార్టీల మోచేతినీళ్లు తాగాలని.. వాళ్ల జెండాలు మోయాలని అనుకోవద్దు. మీ స్వతంత్రతను నిలబెట్టుకోండని రేవంత్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. రూ.వెయ్యి కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రూ.వెయ్యికోట్ల నిధుల విడుదల జీవోను విద్యార్థులకు అంకితం చేస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు.

# ఆర్టీసికి 65 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్యను గణనీయంగా పెంచుతూ, ఆర్టీసీని కాలుష్య రహిత ప్రజా రవాణా వ్యవస్థగా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాణిగంజ్ ఆర్టీసీ డిపోలో 65 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన సందర్భంగా మంత్రి ఈ వివరాలను వెల్లడించారు. ప్రస్తుతం తెలంగాణ ఆర్టీసీలో 810 ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు పెడుతున్నాయి. ఇందులో జంట నగరాల పరిధిలో 300కు పైగా బస్సులు తిరుగుతున్నాయి. జనవరి చివరి నాటికి మరో 175 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి రానున్నాయి. అత్యాధునిక 'పీఎం ఈ-డ్రైవ్' పథకం కింద అతి త్వరలో ఏకంగా 2,800 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రక్రియ దశలవారీగా ఒకటి లేదా రెండు సంవత్సరాలలో పూర్తవుతుందని మంత్రి తెలిపారు. ఆర్టీసీ రవాణా వ్యవస్థను ఈవీ బస్సుల ద్వారా ముందుకు తీసుకువెళ్లి, హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఆర్టీసీ సేవలను విస్తరించడంలో భాగంగా త్వరలో 373 కొత్త ప్రాంతాలకు బస్ కనెక్టివిటీని అందిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇంటర్ సిటీ ట్రాన్స్‌పోర్టేషన్ కింద వరంగల్, ఖమ్మం, నల్గొండ వంటి చుట్టుపక్కల జిల్లాల నుండి హైదరాబాద్‌కు ఈవీ బస్సులను ప్రారంభం చేసినట్లు ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ బస్సుల విస్తరణ జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, మహాలక్ష్మి పథకం అమలు ద్వారా ఆర్టీసీ వ్యవస్థ లాభాల బాట పట్టిందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆర్టీసీ కార్మికులకు భరోసా ఇస్తూ, వారి సమస్యలన్నీ అతి త్వరలో పరిష్కారమవు తాయని హామీ ఇచ్చారు. ప్రజా పాలన ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మహాలక్ష్మి పథకం ప్రారంభించి రెండేళ్లు పూర్తి చేసుకున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ప్రారంభించినట్లు తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్, శ్రామిక్, ఇతర సిబ్బంది ఎంతో శ్రమిస్తున్నారని.. వారందరికీ అభినందనలు చెప్పారు. ఇప్పటికీ 251 కోట్ల మంది మహిళలు.. రూ.8,500 కోట్ల విలువైన ప్రయాణాలు చేశారన్నారు. హాస్పిటల్స్, దేవాలయాలు, ఉద్యోగులు, బంధువుల ఇంటికి, స్కూళ్లకు రాకపోకలు సాగించారన్నారు. దేవాదాయ శాఖ ఆదాయం మహాలక్ష్మి పథకం ద్వారా పెరిగిందన్నారు. రెండేళ్లలో ప్రస్తుతమున్న 40శాతం బస్సులను కొనుగోలు చేయడం జరిగిందని.. ఆర్టీసీలో కొత్త రక్తం వస్తుందన్నారు. కొత్తగా డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామిక్స్ వస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆర్టీసీ బస్సులకు మహిళలను యజమానుల చేసిందన్నారు. ఢిల్లీ లో నివాస యోగ్యం లేకుండా

కాలుష్యం ఉన్న పరిస్థితి ఉందని.. ఇక్కడ అలాంటి పరిస్థితి రాకుండా రవాణా శాఖ ఈవీ పాలసీ, స్క్రాప్ పాలసీ తీసుకొచ్చిందన్నారు.

# ఫ్రస్టేషన్‌లో కూకట్‌పలి ఎమ్మెల్యే మాధవరం



హైదరాబాద్: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయటం ఆయన ఫస్ట్రేషన్‌ను బయట పెడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆయన చేసిన అన్ని ఆరోపణలకు ఆధారాలతో సహా వివరణ ఇస్తానన్నారు. కూకట్‌పల్లిలో 15 ఏళ్లుగా ఉన్న సమస్యలనే తాను చెప్పానని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడిన మాటాలకు ఫీలయ్యేది లేదని... ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. జాగృతి జనం బాటలో భాగంగా ఐదు రోజుల పాటు హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తామని తెలిపారు. నేడు కంటోన్మెంట్‌లోని బోయినపల్లి గవర్నమెంట్ స్కూల్‌ను సందర్శించినట్లు చెప్పారు. మన ఊరు– మన బడి కార్యక్రమంలో భాగంగా ఈ స్కూల్‌ను బాగు చేశారని.. కానీ కాంపౌండ్ వాల్, సీసీ కెమెరాలు లేవన్నారు. వాటిని తాము ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ స్కూళ్లోనే అంగన్ వాడీని కూడా కలిపారని... కానీ అంగన్‌వాడీలో హెల్పర్లు లేరన్నారు. జనం బాటలో భాగంగా విద్య, వైద్యం మీద ఫోకస్ పెట్టామని వెల్లడించారు. స్కూల్స్, హాస్పిటల్స్‌లో మౌలిక వసతులు ఎలా ఉన్నాయన్నది పరిశీలిస్తున్నామన్నారు. ఇండ్లు, ఇళ్ల పట్టాలను లేని వారి సమస్యలు కూడా తెలుసుకుంటున్నామన్నారు. తమ వరకు చేయగలిగేది ఒక సంస్థగా చేస్తామని స్పష్టం చేశారు. టాప్ టెన్ విద్యార్థులకు జాగృతి తరఫున స్కాలర్ షిప్‌లు ఇస్తామని ప్రకటించారు.

ఏ జిల్లాకు వెళ్లినా ప్రజల నుంచి ఆదరణ, సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటోందన్నారు. ప్రజల సమస్యలను వీలైనంతగా పరిష్కరిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో తనను నిజామాబాద్‌కే పరిమితం చేశారని.. అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఏం జరుగుతుందో చూడలేదన్నారు. తెలంగాణ వచ్చాక ఏం జరిగింది... ఏం జరగలేదన్నది జనం బాట కార్యక్రమం ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. తాము చేయగలిగేవి చేస్తామని... మిగిలిన సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. మంచిని మంచి, చెడును చెడు అనే అంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ప్రతిపక్షం పట్టించుకోవటం లేదని... పాలక పక్షం అసలే పట్టించుకుంట లేదని.. అందుకే జాగృతి జనం గళమై పనిచేస్తోందని కవిత పేర్కొన్నారు.

# ఒకవైపు సంక్షోభం ఉంటే.. టికెట్ ధర రూ.40వేలా..?: కేంద్రానికి హైకోర్టు ప్రశ్న

దిల్లీ: ఇండిగో సంక్షోభంపై దిల్లీ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. అసలు ఈ సంక్షోభం ఎందుకు తలెత్తిందని కేంద్రాన్ని న్యాయస్థానం ప్రశ్నించింది. ఇలాంటి సమయంలో విమాన టికెట్ ధరలు అమాంతం ఎందుకు పెరిగాయని అడిగింది. “ఒకవైపు సంక్షోభం కొనసాగుతుంటే.. దాని నుంచి ప్రయోజనం పొందేందుకు ఇతర విమానయాన సంస్థలకు అనుమతి ఎలా లభించింది. టికెట్ ధర రూ. 40వేల వరకు ఎలా వెళ్లింది..? ఇదంతా ఎలా జరిగింది” అని కోర్టు ప్రశ్నించింది ఇండిగో వందల సంఖ్యలో సర్వీసుల్ని రద్దు చేయడంతో భారీ సంఖ్యలో ప్రయాణికులు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. ఆ ఎఫెక్ట్‌తో ఇతర విమానయాన సంస్థల్లో టికెట్ ధరలు ఆకాశాన్నంటాయి. సాధారణ రోజులతో పోలిస్తే టికెట్ ధరలు దాదాపు రెండు, మూడు రెట్లు పెరగడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

# పల్లెలే దేశానికి వెన్నెముక

అమరావతి: పల్లెలే దేశానికి వెన్నెముక అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పల్లెల కోసమే పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నా. పదేపదే సమీక్షలు నిర్వహించి సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నా అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారం, సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నామని.. అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పుడు సంస్కరణల ద్వారా పదోన్నతలు ఎలా వచ్చాయో అందరికీ బాగా తెలుసన్నారు. మంగళగిరిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగులతో ఆయన మాటామంతీ నిర్వహించారు. ఉద్యోగులు శాఖాపరమైన సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడారు. పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదనిపించింది. గత ప్రభుత్వంలో ప్రతి పోస్టుకు, బదిలీకి ఓ రేటు పెట్టారు. ఈ పద్ధతిని పూర్తిగా నిర్మూలించాలని చెప్పాను. పనులు చేసిన కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లుల చెల్లింపు చేయాలని ఆదేశించానని వెల్లడించారు. పంచాయతీరాజ్ అనుబంధ శాఖల్లో 2లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. సీనియారిటీ, సిన్సియారిటీ, పనితీరు ఆధారంగా పదోన్నతులు ఇవ్వాలని అధికారులకు చెప్పా. మంత్రులు, ఎమ్మెల్యేలు సిఫార్సులు కూడా ఆ పరిధిలో ఉంటేనే చెప్పాలని సూచించాను. 10 వేల మందికి పదోన్నతు లు కల్పించాం. పదోన్నతి వచ్చిన ఉద్యోగి ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుంది. జీతాలు ఇంకా పెరగాలంటే రాష్ట్ర ఆదాయం పెరగాలి. ఆదాయం పెంపుపై అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. శశిభూషణ్‌కుమార్, కృష్ణతేజ, వెంకటకృష్ణ వంటి అధికారుల కృషి ప్రశంసనీయం. నా తండ్రి కూడా ప్రభుత్వ ఉద్యోగే.. అందుకే ఉద్యోగులపై సానుకూల భావన ఉందని పవన్ అన్నారు.

# నేడే తొలివిడత పంచాయితీ పోరు



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే జోరుగా ప్రచారం నిర్వహించిన అభ్యర్థులు నేటి ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీ ఎన్నికల్లో పోటీ పెరిగింది. తెలంగాణలో తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం జరగనున్నాయి. హైదరాబాద్‌లో ఎస్ఈసీ రాణి కుముదిని విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. గురువారం ఉదయం 7.00 గంటల నుంచి ఈ పోలింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఈ తొలి దశలో 56,19,430 మంది ఓటర్లు.. తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. గురువారం జరగనున్న తొలి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగేలా విస్తృత చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తొలి విడతలో మొత్తం 189 మండలాలు, 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, తొలి విడతలో 56,19,430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోనున్నారు. వీరిలో 27,41,070 మంది పురుషులు, 28,78,159 మంది మహిళలు, 201 మంది ఇతరులు ఉన్నారు. తొలి విడతలో 395, రెండో విడతలో 495 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు తనిఖీల్లో రూ.8.2 కోట్లు సీజ్ చేశామని వివరించారు. 50వేల మంది సివిల్ పోలీసులు విధుల్లో ఉంటారని, 60 ప్లటూన్స్ బృందాలు బయటి నుంచి వచ్చాయని ఎస్ఈసీ తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం సుమారు లక్ష మంది ఎన్నికల సిబ్బందిని నియమించామని కమిషనర్ తెలిపారు. ఇందులో 3,591 మంది రిటర్నింగ్ అధికారులు, 93,905 మంది పోలింగ్ సిబ్బంది ఉన్నారు. అలాగే ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు 2,489 మైక్రో అబ్జర్వర్లను నియమించారు. పారదర్శకత కోసం 3,461 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 45,086 బ్యాలెట్ బాక్సులు వినియోగించనున్నారు. ఓటర్ సౌలభ్యం దృష్ట్యా 99 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయ్యిందని కమిషనర్ వెల్లడించారు. మిగతా ఓటర్లు 'టీఎస్ ఈ-పోల్ మొబైల్ యాప్' ద్వారా కూడా తమ ఓటర్ స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఓటింగ్ కేంద్రం తెలుసుకునేందుకు అదే యాప్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఇప్పటివరకు 3,214 ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా.. 31,428 మందిని బైండోవర్ చేసినట్లు, 902 లైసెన్స్డ్ ఆయుధాల డిపాజిట్, రూ.7.54 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, విలువైన లోహాల స్వాధీనం చేసినట్లు రాణి కుముదిని వెల్లడించారు. నిన్న సాయంత్రం నుంచే మద్యం దుకాణాలు మూసివేశామని ఆమె తెలిపారు. భద్రతా చర్యలలో భాగంగా 31 జిల్లాల అధికారులకు మేజిస్ట్రేట్ పవర్స్ ఇచ్చామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. ఎన్నికల ప్రచారం కూడా మంగళవారం సాయంత్రం 5 గంటలతో ముగిసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ, భయభ్రాంతులు లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య బలోపేతంలో ఓటు కీలకమని పేర్కొంటూ, గ్రామాల భవిష్యత్తు నిర్ణయంలో ఓటు శక్తిని గుర్తించాలని ఆమె అన్నారు. అబ్జర్వర్లు, మైక్రో అబ్జర్వర్లతో ఈ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల విధుల్లో లక్ష మందికి

పైగా సిబ్బంది పాల్గొనున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు 18 రకాల ఐడి కార్డులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఏ రకమైన ఐడి కార్డును పోలింగ్ బూత్ అధికారులకు చూపించిన ఓటు వేయవచ్చునన్నారు. ఇక మంగవారం నుంచి ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వైన్ షాపులన్నీ మూసి వేసినట్లు చెప్పారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు మేజిస్ట్రియల్ పవర్స్ ఇస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్ఈసీ వివరించారు. బందోబస్తు, శాంతిభద్రతల అంశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారని చెప్పారు. పోలింగ్ పూర్తికాగానే కౌంటింగ్ జరుగుతుందన్నారు.

## బొందిమడుగుల బోయ బొంతిరాళ్ళ రోడ్డుకు మహర్దశ

రోడ్డు నిర్మాణానికి 1 కోటి 32 లక్షల నిధులు మంజూరు.
ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేసిన సర్పంచులు చౌడప్ప, రవి మోహన్.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల బొందిమడుగుల గ్రామం నుండి క్రిష్ణగిరి మండలం బోయ బొంతిరాళ్ళ గ్రామానికి గల రోడ్డు నిర్మాణానికి ఎట్టకేలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. బొందిమడుగుల%-%బోయ బొంతిరాళ్ళ గ్రామాల మధ్య మూడు కిలోమీటర్ల పరిధిలోని గల నూతన రోడ్డు నిర్మాణానికి 1 కోటి 32 లక్షల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. రోడ్డు నిర్మాణ పనులకు నిధులను మంజూరు చేసిన పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శామ్ బాబుకు బొందిమడుగుల గ్రామ సర్పంచ్ యండా చౌడప్ప,బోయ బొంతిరాళ్ల గ్రామ సర్పంచ్ రవి మోహన్ లు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు గ్రామాల ప్రజల ప్రధాన రోడ్డు ఎమ్మెల్యే స్వయంగా చూసి ఇచ్చిన హామీ ప్రకారం నిధులు మంజూరు చేయడం చాలా సంతోషకరమని వారు తెలియజేశారు. నూతన రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో ఇరు గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేసి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు సర్పంచులు చౌడప్ప,రవి మోహన్ లు తెలియజేశారు.

## ఎంపీడీఓ కార్యాలయం తనిఖీ చేసిన జిల్లా వ్యయ పరిశీలకులు

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్**



డిసెంబర్ 10: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఎంపీడీఓ కార్యాలయంలో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు. వీర్నపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో పరిశీలించారు అక్కడ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి నవీన్, భారతి, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ను కలిసిన ప్రతాప్ యాదవ్

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ఇటీవల కర్నూలు జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ బి.లోక్ రాజు ను శ్రీవల్లి రూరల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు ప్రతాప్ యాదవ్ బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలసి శాలువాను కప్పి పూల బొకేను అందజేశారు.ఈ సందర్భంగా ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో వెనుకబడిన ప్రాంతం తుగ్గలి మండలమని ఇక్కడ ప్రజలు పొట్టకూటి కోసం,బతుకుదెరువు కోసం తల్లిదండ్రులతోపాటు పిల్లలు ఇతర ప్రాంతాలకు వలసవెళ్తూ ఉంటారని ఆయన తెలియజేశారు.మండలంలోని విద్యార్థుల భవిష్యత్తు కోసం వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆయన జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ లోకరాజుకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కుల్సుంపుర ఏసీపీ మునావర్‌పై తీవ్రమైన చర్య:

అవినీతి ఆరోపణలతో హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



పోలీస్ వ్యవస్థలో మరోసారి క్రమశిక్షణా చర్యలు చోటుచేసుకున్నాయి. కుల్సుంపుర ఏసీపీ మునావర్‌ను తక్షణమే హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.ఏసీపీ మునావర్‌పై పలు తీవ్ర ఆరోపణలు వెలువడ్డాయి.అవినీతి వ్యవహారాలు భూ వివాదాల్లో జోక్యంకేసుల తారుమారు స్టేషన్ల వారీగా వసూళ్ల కోసం ప్రత్యేక టీంల ఏర్పాటు.ఈ ఆరోపణల నేపథ్యంపై కమిషనర్ స్థాయి వరకు ఫిర్యాదులు చేరడంతో, సీపీ స్వయంగా విషయంపై కఠినంగా స్పందించినట్లు సమాచారం.

పోలీసు సిబ్బందిని అవమానించే విధంగా మునావర్ ప్రవర్తించాడన్న ఆరోపణ కూడా కమిషనర్ దృష్టికి వెళ్లడంతో, విచారణను వేగవంతం చేశారు. అందిన ఫ్యాక్ట్-ఫైండింగ్ రిపోర్ట్ ఆధారంగా మునావర్‌ను ప్రస్తుత బాధ్యతల నుంచి తప్పించి హెడ్‌క్వార్టర్స్‌కు పంపించారు.

పోలీసు శాఖలో క్రమశిక్షణ, పారదర్శకతకు భంగం కలిగించే ఏ చర్యనైనా సహించబోమన్నది ఈ నిర్ణయంతో స్పష్టమైందని వర్గాలు చెబుతున్నాయి.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో సినీ నటి శ్రేయ

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి డిసెంబర్ 10**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహు కేతు సర్ప దోష నివారణ పూజలను సినీ నటి శ్రేయ కుటుంబ సభ్యులతో కలసి ఆలయం కు విచ్చేశారు. బుధవారం రాహుకాల సమయం లో సహస్ర లింగం వద్ద రూ 5 వేల రూపాయల ప్రత్యేక రాహు కేతు కాల సర్ప దోష నివారణ పూజలు నిర్వహించుకున్నారు వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు స్వాగతం పలికారు. తరువాత స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనం స్వామి అమ్మవార్ల చిత్ర పటం తీర్ద ప్రసాదాలు ఆలయ అధికారులు అందజేశారు.

## 12 12 25 శుక్రవారం అనుముల సాయి ఈశ్వర చారి సంతాప సభ జయప్రదం చేయండి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**

వింజమూరి రాఘవాచారి తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షులు.తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం కార్యవర్గ సభ్యులకు మరియు స్వర్ణకార బంధువులకు 42% బీసీల రిజర్వేషన్లలి కోసం ఈనెల తేదీ 4-12-2025 శుక్రవారం రోజు ఆత్మ బలిదానంచేసుకున్న విశ్వకర్మ స్వర్ణకార ముద్దుబిడ్డ కీఎఎ శేఎఎ అనుముల సాయి ఈశ్వర్ చారి ఆత్మకు శాంతి కలగాలని తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో సంతాప సభ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఈనెల తేదీ 12-12 -25 శుక్రవారం ఉ 10 గం నుంచి సా 5 గం వరకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంతాప సభ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని వివిధ బీసీ సంఘాలు వివిధ రాజకీయ పార్టీలోని బీసీ నాయకులులి అందరూ వస్తున్నారు కనుక మన తెలంగాణలోని అన్ని జిల్లా మండల సంఘాల

ప్రతినిధులుఅందరూ వచ్చి సాయి ఈశ్వర్ చారి కి నివాళులర్పించి వారి కుటుంబానికి ఆర్థికంగా తమకు తోచిన సహాయ అందించాలని కోరుచున్నాము.

## నంద్యాల- గుంతకల్లు మధ్య పగటి పూట రైళ్లు నడపండి సార్.

పార్లమెంట్ లో నంద్యాల రైల్వే సమస్యలపై గళ్లమెత్తిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**నంద్యాల ప్రతినిధి ఉదయ న్యూస్**




నంద్యాల నుంచి గుంతకల్లుకు పగటి పూట రైళ్లు నడపాలనీ, నంద్యాల నుంచి వయా బేతంచెర్ల మీదుగా ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్ ను కలుపుతూ కర్నూలు (దుపాడు) వరకు కొత్త రైలు మార్గం వేయాలని బుధవారం పార్లమెంట్ లో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి గలమెత్తారు. నంద్యాల నుండి గుంతకల్లు వైపు నాలుగు రైళ్లు ఉన్నాయనీ, ఆ నాలుగు రైళ్లు చాలా విచిత్రమైన సమయాల్లో ప్రయాణిస్తాయనీ, అన్ని రైళ్లు అర్ధరాత్రి 12:55, 1:30, 2:20, రాత్రి 8:20కి ఒక రైలు ఉందనీ, కాబట్టి రోజువారీ రైలు ప్రయాణికులు, విద్యార్థులు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళేవారు రైలులో ప్రయాణించే వేలాది మంది ఉన్నారనీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రి దయచేసి ఈ మార్గానికి చాలా ఉపయోగకరంగా ఉండే రోజువారీ పగటిపూట మెమో రైలు లేదా ప్రయాణీకుల రైలును అందించమని అభ్యర్థిస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పార్లమెంట్ లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ ను కోరారు.పార్లమెంట్ లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ సమాధానం ఇస్తూ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి అడిగిన నంద్యాల, గుంతకల్లు మధ్య ఎంపీ శబరి నియోజకవర్గంలో పగటిపూట రైలు లేకపోవడం గురించి ఒక నిజమైన సమస్యను లేవనెత్తారనీ, నేను ఇది పరిశీలించాను. నంద్యాలలోని నిర్వహణ సౌకర్యాలకు సంబంధించి సాంకేతిక సమస్యలు ఉన్నాయని, గుంతకల్లులో ఐసిఎఫ్ కోచ్ ల కోసం కొంత నిర్వహణ సౌకర్యం ఉందని, కానీ నంద్యాలలో నిర్వహణ సౌకర్యం లేదని. కాబట్టి, కొంత పరిష్కారాన్ని కనుగొనమని, ఈ సమస్యను పరిష్కరించే మార్గాన్ని కనుగొనమని నేను రైల్వే నిపుణులు బృందాన్ని కోరాననీ, ఇక్కడ. నేను ఫీల్డ్ అధికారులతో కూడా త్వరలో వివరంగా చర్చిస్తానని, వీలైనంత త్వరలో పరిష్కారం కనుగొనబడిన వెంటనే, నేను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి తెలియజేస్తానని కేంద్ర రైల్వే శాఖ మంత్రి హామీ ఇచ్చారు.అలాగే నంద్యాల నుంచి కర్నూలు కు కొత్త రైలు మార్గం ఏర్పాటు చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పార్లమెంట్ లో రెండవ ప్రశ్నగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తెచ్చారు.

ప్రస్తుతం నంద్యాల నుండి డోన్ మీదుగా కర్నూలుకు రైలు మార్గం

దాదాపు 130 కిలోమీటర్ల దూరం ఉందని, నంద్యాల నుండి వయా బేతంచెర్ల మీదగా ఓర్వకల్లు పారిశ్రామిక హబ్ ను కలుపుతూ (దుపాడు ) కర్నూలు వరకు కొత్త రైలు మార్గం నిర్మిస్తే 60 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని, ఈ కొత్త రైలుకు 2023 లోనే డి పి ఆర్ నమోదు చేసి, వాస్తవానికి మంజూరు దశలో ఉందని, ఈ సమస్య పరిష్కారం చేసి కొత్త రైలు మార్గం వేయాలని పార్లమెంట్ లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీవైష్టవ్ దృష్టికి తెచ్చారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఓర్వకల్లును పారిశ్రామిక హబ్ గా ప్రకటించి అవసరమైన నిధులు, భూమి కేటాయించిందని, కాబట్టి, డీపీఆర్ కు నిధుల కేటాయింపు చేసి నంద్యాల నుంచి వయా బేతంచెర్ల మీదుగా కర్నూలుకు కొత్త రైలు మార్గం పూర్తి చేయాలని పార్లమెంట్ లో కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెచ్చారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దుర్మార్గమైన చర్యలు.

### ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.. వైసీపీ నేతలు

**నంద్యాలస ప్రతినిధి ఉదయం న్యూస్**





మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నంద్యాల జిల్లాలోని 7 నియోజకవర్గాలలో చే పట్టిన.. కోటి సంతకాల వినతి పత్రాలను వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆద్వర్యంలో నంద్యాల రాంసాయి ఎన్ క్లేవ్లోని వైసీపీ జిల్లా కార్యాలయానికి చేర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్స్.. పాల్గొన్నారు. అనంతరం కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి కోటి సంతకాల కార్యక్రను వివరాలను జిల్లా అధ్యక్షుడు, ముఖ్య నేతలు తెలియజేశారు. రాష్ట్రంలో వై ఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారం ఉన్న కాలంలో పేద ప్రజలకు వైద్యవిద్యను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు 17 మెడికల్ కళాశాలలకు కేంద్రం నుండి అనుమతులు పొంది వాటిలో తొలిదశలో 5మెడికల్ కళాశాలలు ప్రారంభించడం జరిగిందన్నారు. ఆ తర్వాత 2 కళాశాలల నిర్మాణాలు పూర్తి చేశారని, పులివెందులలో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి అయ్యి ప్రారంభించేందుకు అన్ని హంగులు ఉన్నా కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు పర్మిషన్ వద్దని ఉపసంహరించుకోవడం సోచనీయంగా ఉందన్నారు. మంజూరు అయిన మెడికల్ కళాశాలలో మిగతా 10 కళాశాలల నిర్మాణం పూర్తి చేసేందుకు 5 వేల కోట్ల రూపాయలు వెచ్చించాల్సి ఉండగా ఈ కూటమి ప్రభుత్వం ఎందుకు నిర్మాణాలు చేపట్టడంలేదో ప్రజలు గ్రహించాల్సి ఉందన్నారు. మెడికల్ కళాశాలన్నింటిని ప్రారంభిస్తే మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మంచి పేరు వస్తుందన్న దురుద్దేశంతో, ఉద్దేశపూర్వకంగానే కూటమి ప్రభుత్వం మంచి పనికి అడుగులు వేయడంలేదని విమర్శించారు. మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో చేపట్టేందుకు నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెలల కాలంలో 2లక్షల 40వేల కోట్ల రూపాయలు అప్పు చేయడం జరిగిందన్నారు. అందులో కేవలం 2శాతం 5వేల కోట్ల రూపాయలను మెడికల్ కళాశాల నిర్మాణానికి ఖర్చు చేయడానికి ఎందుకు వెనకాడుతున్నారని, ఇది కేవలం పేద ప్రజలకు వైద్యవిద్యను దూరంచేసేందు చేస్తున్న కుట్రలని విమర్శించారు. ప్రైవేటీకరణ చేస్తే అధిక డొనేషన్లు కట్టలేక పేద విద్యార్థులు మెడికల్ విద్యకు దూరం కావాల్సి వస్తుందని అవుతుందని తెలిపారు. మెడికల్ కళాశాలలు ప్రారంభిస్తే ప్రతి కళాశాలకు అనుసంధానంగా సూపర్ స్పెషాలిటీ హాస్పెటల్ ఉంటుదని తద్వార పేద ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య ఉచితంగా అందుతుందన్నారు. నంద్యాల జిల్లా నుండి 7 నియోజకవర్గాల నుండి కోటి సంతకాల ప్రజాఉద్యమంలో ప్రజలు స్వచ్ఛందంగా 60వేల సంతకాలను చేశారని తెలిపారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన సంతకాల సేకరణ బాక్స్ లను ఈనెల 15వ తేది విజయవాడలోని వైసీపీ కేంద్ర కార్యాలయానికి చేర్చే కార్యక్రమానికి వైసీపే నేతలు పెద్దఎత్తున తరలి రావాలని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కోటి సంతకాల వినతి పత్రాలను మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి మరియు వైసీపీ నేతలు రాష్ట్ర గవర్నర్ కు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

### సమస్యల పరిష్కారం కోసం ప్రతి మూడు నెలలకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్

### విభిన్న ప్రతిభావంతులు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్**

విభిన్న ప్రతిభావంతులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా రాణించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో 66వ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ చైర్మన్ గడుపూటి నారాయణ స్వామి, ఉమ్మడి జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ అధికారి రయిజ్ ఫాతిమా, డిఆర్డిఎ పీడీ శ్రీధర్ రెడ్డి, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కళ్యాణి, జిల్లా నైపుణ్య అధికారి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సాధారణ ప్రజానీకం - విభిన్న ప్రతిభావంతులు అనే తారతమ్యం లేకుండా సమాజంలో ప్రతి ఒక్కరు సమాన అవకాశాలతో ఎదగాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. డిసెంబరు 3న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విభిన్న ప్రతిభావంతుల శ్రేయస్సు కోసం 'ఇంద్రధనస్సు' పథకాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. విభిన్న ప్రతిభావంతులలో అపారమైన ప్రతిభ ఉందని, దాన్ని సరైన దారిలో వినియోగించుకుంటే జీవితంలో మరింత ఎత్తులకు చేరుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. విద్యాపరమైనా, క్రీడాపరమైనా వారికి ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తున్న ఫలితంగా అంధుల క్రికెట్ టోర్నమెంట్లలో రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు అద్భుత ప్రదర్శనలు ఇస్తున్నారని తెలిపారు. ఈ స్థాయికి తీసుకొచ్చేందుకు పాత్ర వహించిన తల్లిదండ్రులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ భర్తీ, రెగ్యులర్ నియామకాల్లో వారికి ప్రాధాన్యం కల్పించాలన్న విజ్ఞప్తిపై పరిశీలన జరుగుతుందని చెప్పారు. భవిత కేంద్రాలకు వచ్చే చిన్నారుల తల్లిదండ్రులకు నైపుణ్య శిక్షణలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. ప్రైవేట్ కంపనీలు నిర్వహించే జాబ్ మేళాల్లో విభిన్న ప్రతిభావంతులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఉద్యోగుల్లో బదిలీల విషయంలో పారదర్శకత పాటిస్తామని, సర్టిఫికెట్ పునఃమూల్యాంకన కోసం ప్రభుత్వ వైద్యశాలకు తరచూ రావాల్సి వస్తున్న సమస్యను దృష్టిలో ఉంచుకొని గ్రౌండ్ ఫ్లోర్‌లోనే కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు.లివిభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి మూడు నెలలకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ నిర్వహించి, అందులో వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరిస్తామని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే విన్న ప్రతిభావంతుల సమస్యలను కూడా ప్రత్యేక దృష్టితో పరిశీలిస్తామని భరోసా ఇచ్చారు. సంబంధిత శాఖ సిబ్బంది పిజిఆర్ఎస్ వద్దే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ సచివాలయాలకు వెళ్లే విభిన్న ప్రతిభావంతులకు వేగంగా సేవలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఉద్యోగిగా పనిచేస్తున్న వారికి ఫీల్డ్ సర్వే బాధ్యతల నుంచి మినహాయింపు కల్పించే అవకాశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. ఇల్లు లేని ప్రతి కుటుంబానికి గృహం కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం 'హౌస్ ఫర్ ఆల్' పథకాన్ని ప్రారంభించిందని, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు కేటాయిస్తున్నట్లు చెప్పారు. నందికొట్కూరు నియోజకవర్గంలోని దేవాదాయ శాఖ భూమిలో కేటాయించిన 450 ప్లాట్ల సమస్యను త్వరితంగా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రత్యేక సెలవులు, ప్రత్యేక వాష్‌రూమ్స్, ర్యాంపులు ఏర్పాటు వంటి అంశాలపై కూడా త్వరిత చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.లివిభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ చైర్మన్ గడుపూటి నారాయణ స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రారంభించిన 'ఇంద్రధనస్సు' పథకంలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, టిడ్కో గృహాల్లో గ్రౌండ్ ఫ్లోర్ కేటాయింపు, సబ్సిడీ రుణాలు, ఎంపిటిసి/జడ్పిటిసి పదవుల్లో రిజర్వేషన్, ప్రతి జిల్లాలో దివ్యాంగ భవన్ ఏర్పాటు వంటి వరాలు ఉన్నట్లు తెలిపారు. నెలకు రు.6,000 పెన్షన్, డయాలసిస్ పేషంట్లకు రు.10,000, మంచానికే పరిమితమైన వారికి రు. 15,000 మొదటి తేదీన అందజేస్తున్నట్లు వివరించారు.లితదుపరి విభిన్న ప్రతిభావంతుల సంఘాల నాయకులు మస్తాన్ వలి, మహేశ్వర్ రెడ్డి, లక్ష్మీ ఓబులేసు, సుబుల్ భాష, రమణయ్య, బాలసుబ్బయ్య, గంగాధర్, నాగన్న, సుబ్బారావు, సుబ్రహ్మణ్యం, రామకిషోర్, మరియా దాస్, సుధాకర్, జహీరుద్దీన్, గురుమూర్తి, రంగస్వామి, డా.గ్రేస్ తదితరులు మాట్లాడారు.

కార్యక్రమం ముగింపులో ఉత్తమ సేవలు అందించిన విభిన్న ప్రతిభావంతుల ఉద్యోగులను మొమెంటో, శాలువాలతో కలెక్టర్ మరియు చైర్మన్ సత్కరించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి:

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్



కొతపల్లి కరీంనగర్ రూరల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన.

మొదటి విడతలో నేడు నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సప్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.

గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో మొదటి విడత పోలింగ్ జరగనున్న కరీంనగర్ రూరల్ మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కరీంనగర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా కొత్తపల్లి మండలానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎలగందల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు.

కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# నేల సంరక్షణ పద్ధతుల పై రైతులకు అవగాహన. ఏవో

ఉదయం న్యూస్ సి.బెళగల్ డిసెంబర్ 10

సి బెళగల్ పరిధిలోని సంగాల గ్రామ రైతు సేవా కేంద్ర లో మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంట అవశేషాల యాజమాన్యం నేల ఆరోగ్య పరిరక్షణ గురించి రైతులకు వివరించారు ముఖ్యంగా రైతులు భూసారాన్ని కాపాడుకోవా లని అదేవిధంగా నాణ్యమైన అధికటి ఇవ్వబడులు సాధించాలి అంటే రైతులు అధిక నికర ఆదాయాన్ని పొందడానికి సమగ్ర పంట యాజమాన్య పద్ధతులు పాటించాలి అని అందులో భాగంగా రైతులకు పంట అవశేషాల యాజమాన్యం సమర్థవంతంగా వినియోగించుకుంటే రైతులు అధిక దిగుబడులను సాధిస్తారని తెలియజేశారు. పంట అవశేషాల యాజమాన్యం అంటే పంట కోసిన తర్వాత చెత్త మరియు చెదారం పంట మోళ్ళు ఇవి అన్ని





మొక్క భాగాలు మొదలైనవి. అంటేవాడుక భాషలో,వరి చెత్త, ప్రత్తి కట్టె, కంది కట్టె, జొన్న సజ్జ కట్టె, మొక్కజొన్న చొప్ప, మొదలగునవి అని తెలిపారు. ఈ పంట అవశేషాలు భూసార పరీరక్షణ, సుస్థిర వ్యవసాయానికి, సేంద్రీయ వ్యవసాయాన్ని అభివృద్ధి చెందుతుంది అని తెలిపారు. అదే విధంగా అంతర పంటలు సాగు చేసుకోవాలన్నారు. పట్టా అవశేషాలను కాల్చడం ద్వారా వచ్చే అనర్థాలు, నేలలో కార్బన్ శాతం తగ్గిపోతుంది. ఈ అవశేషాలనుకాల్చడం వల్ల దుమ్ము దుళి వల్ల కార్బన్డయాక్సైడ్ అధికమవుతుంది, కాల్చివేత వల్ల కార్బన్ డయాక్సైడ్ మరియు వెలువడి నైట్రెస్ ఆక్సైడ్ వల్ల భూమి వేడి ఎక్కడం జరుగుతుంది, అదేవిధంగా పంట అవశేషాల ఉపయోగాలు పశువులకు మేతగా మరియు బెడ్డింగ్ లకు ఉపయోగిస్తారు. కంపోస్ట్ ఎరువుల తయారీలో వాడుతారు. బయోగ్యాస్ , ఇథనాల్, పుట్టగొడుగుల పెంపకంలో ఉపయోగిస్తారు. అదేవిధంగా నేలలో తేమను పరిరక్షించే విధంగా మల్చింగ్ కు ఉపయోగిస్తారు. తర్వాత రబీ సీజన్లో సాగు చేస్తున్నటువంటి మొక్కజొన్న పంటలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది,ఎఈఓ హిమబిందు,విఎఏ దేవ కుమార్,ఎంపిఈఓ ఈశ్వర్ రైతులు పాల్గొన్నారు.

# పత్తి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

**స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలి**

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ డిమాండ్**

దాచేపల్లి, ఉదయం న్యూస్, డిసెంబర్ 10 :

పల్నాడు జిల్లా దాచేపల్లి మార్కెట్ యార్డ్ నందు బుధవారం

రైతులు పండించిన పంటకి గిట్టుబాటు ధర కల్పించాలి అని

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రత్తికి కింటాకు మద్దతు ధర 12,000 ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామినాథ కమిటీ సిఫార్సులను తక్షణమే అమలు చేయాలి



అని దాచేపల్లి సిపిఐ మండల కార్యదర్శి కొమెర వెంకటరావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దాచేపల్లి మార్కెట్ యార్డ్ కమిటీ కోశాధికారికి వినతి పత్రం అందజేశారు. సిపిఐ రైతు సంఘ ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపుమేరకు పల్నాడు జిల్లా దాచేపల్లి మార్కెట్ యార్డు వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. రైతుల పండించిన పంటకి గిట్టుబాటు ధర కల్పించాలని పత్తి రైతులను తక్షణమే ఆదుకోవాలని మోద తుఫాన్ కి నష్టపోయిన వరి రైతులను తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు గిట్టుబాటు ధర కల్పించాలని వారి డిమాండ్ చేశారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలను తక్షణమే నష్టపరిహారం ఐదు లక్షల రూపాయల కుటుంబానికి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యల పరిష్కారం చేయడంలో శ్రద్ధ చూపటం లేదని తక్షణమే ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలో వచ్చిన ప్రభుత్వాలు రైతులను విస్మరించారని అన్నారు. ఈ ధర్నాకార్యక్రమానికి సిపిఐ సీనియర్ నాయకులు బుర్రి కృష్ణారెడ్డి, వేముల వెంకటరెడ్డి, యడ్ల భాస్కర్, ప్రత్తిపాటి వెంకట నాగరాజు, ఆనంద్ కుమార్, తమ్మిశెట్టి శ్రీరాములు, రామయ్య, సుభాని, నాసరయ్య, కొల్లూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన దిగుబడి సాధిస్తూ రైతుకు మంచి గిట్టుబాటు ధర సాధించడమే ప్రధాన లక్ష్యం

ఉదయం న్యూస్ చాగలమర్రి



ఈ రోజు చాగలమర్రి మండలంలోని మల్లె వేముల గ్రామం నందు పొలం పిలుస్తోంది నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ గారు మాట్లాడుతూ అధిక ఎరువుల వాడకం వాటి ద్వారా కలిగే నష్టాల గురించి వివరించడం జరిగింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ధర్తి మాతా బచావో" అనే అంశంపై ప్రతీ పంచాయతీ పరిధిలో అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు సమతుల్య ఎరువుల వాడకం గురించి వివరించడం మరియు ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతుల ద్వారా అధిక రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి నేల ఆరోగ్యం కాపాడుకోవడమే కాకుండా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడి సాధిస్తూ రైతుకు మంచి గిట్టుబాటు ధర సాధించడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీలో స్తంభించిన పారిశుద్ధ్యపనులు.

వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు కన్నెత్తి చూడని అధికారులు.



ఉదయం న్యూస్ సి. బెళగల్ డిసెంబర్ 10.

మండల కేంద్రంలోని సి.బెళగల్ గ్రామపంచాయతీ లోగల ఎస్సీ కాలనీ యందు పారిశుద్ధ్య పనులు చేపట్టక మురికి కాలువల యందు ఎక్కడి వ్యర్థాలు అక్కడే మురికి నీరు చేరి నిల్వ ఉన్నాయి. దీనిని బట్టి చూస్తే ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్య పనులు జరగడంలేదని తేటతెల్లమవుతుంది. దీంతో కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీ ప్రజలు సంబంధిత అధికారులకు నాయకులకు గతంలో పలుమార్లు తమ గోడును వివరించినను సదరు ఘటన పై స్పందించలేదు. మురికి నీరు నిల్వ ఉండడం వలన దోమలు వ్యాపించి అనేక విష జ్వరాల బారిన పడిన సందర్భాలు ఎన్నో. కానీ ఇంత జరుగుతున్నా అధికారులు గానీ, నాయకులు గాని కాలనీ వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. వెంటనే ఎస్సీ కాలనీలో పారిశుద్ధ పనులు చేపట్టి విష జ్వరాలు , వ్యాధుల బారిన పడకుండా చూడాలని సంబంధిత అధికారులు, నాయకులు చొరవ చూపాలని కోరుతున్నారు.

# డైవర్షన్ రాజకీయాలు వద్దు.

**మండల కన్వీనర్ చంద్రశేఖర్**

**వైసిపి నాయకులపై**

**ఘాటుగా స్పందించిన వివిధ గ్రామాలనాయకులు.**

ఉదయం న్యూస్ సి.బెళగల్ డిసెంబర్ 10

మండలంలోని కంబదహాల్ గ్రామంలోని కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నుండి వైఎస్ఆర్సిపి పార్టీలోకి 150 కుటుంబాలు చేరాయని వివిధ పేపర్లలో ప్రచురితమైన కథనాలకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు స్పందించి, స్థానిక ఎన్టీఆర్ పార్కులో మండల కన్వీనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో కంబ దహాల్ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మా గ్రామం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు ఏ కార్యకర్త కూడా వైఎస్ఆర్సిపి పార్టీలో చేరలేదని, వైసిపి కార్యకర్తలను వైసిపి కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ సతీష్, వైఎస్ఆర్సిపి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మరల వైఎస్ఆర్సిపి కండువాలు కప్పి కంబ ద హాల్ గ్రామానికి చెందిన, 150 కుటుంబాలు వైసీపీ పార్టీలో చేరారని వివిధ పత్రికల ద్వారా డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని అయితే మా గ్రామం



నుండి ఒక్క టిడిపి కార్యకర్త కూడా వైసీపీ పార్టీలో చేరలేదని గతంలో వారు తెలుగుదేశం పార్టీలో లేరని, మా గ్రామంలో కేడీసీసీ బ్యాంకు చైర్మన్, డి విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి నాయకత్వంలో కార్యకర్తలు అందరూ ఉత్సాహంతో, అభివృద్ధికి సహకరిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బురదజల్లే రాజకీయాలు చేస్తున్నారన్నారు. అనంతరం సి.బెళగల్ ఎంపీటీసీ సభ్యులు ఈరన్న గౌడ్ మాట్లాడుతూ 150 కుటుంబాలు టిడిపి నుండి వైసిపి పార్టీలోకి చేరాయని, అంటున్నారే, మీ గ్రామానికి వస్తాము. 150 కుటుంబాలను చూపించండని, సవాలు విసిరారు. మండల కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ. రెండు రోజుల క్రితం కేడిసిసిబి చైర్మన్ డివిజన్ వర్ధన్ రెడ్డి , కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆధ్వర్యంలో మారందొడ్డి గ్రామంలోని వైసిపి నాయకులు, వైసిపి పార్టీ నుండి 250 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరినందుకు, జీర్ణించుకోలేనీ వైసిపి నాయకులుకంబదహాల్ గ్రామంలో 150 కుటుంబాలు, తెలుగుదేశం పార్టీ నుండి వైసీపీ పార్టీలోకి చేరారని డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ,కోడుమూరు నియోజకవర్గ వైసీపీ నాయకులకు దమ్ముంటే వైసీపీలో చేరిన150 కుటుంబాలకు టిడిపి సభ్యత్వాలుంటే, నిరూపించండని, కోడుమూరు నియోజకవర్గ వైసిపి నాయకులకు సవాల్ విసిరారు. అనంతరం తెలుగు యువత అధ్యక్షులు కొత్తకోట హరికృష్ణ మాట్లాడుతూ, కోడుమూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే, టిడిపి నుండి వైఎస్ఆర్సిపిలోకి భారీ చేరికలు అని వట్టి కథనాలను పత్రికలలో వేసుకుంటున్నారని,40 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని సి.బెళగల్ మండలాన్ని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలలకే సిసి రోడ్లు, మురుగు కాలువలను,

నీటి సదుపాయాన్ని వివిధ వాటిని అభివృద్ధి చేశామని, చేతనైతే చేస్తున్న అభివృద్ధిని చూసి, తర్వాత విమర్శించండి. కేడీసీసీబీ చైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి,కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కోడుమూరు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధికి ప్రజలు మా వెంటే ఉన్నారని,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మా అభివృద్ధికి ప్రజలు ఓటేస్తారని,వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఇది గుర్తుంచుకోవాలన్నారు. ఈ మీడియా సమావేశంలో మండల కన్వీనర్ చంద్రశేఖర్, ఎంపిటిసి ఈరన్న గౌడ్, పోలకల్ అమర్నాథ్, ధనుంజయ,గౌస్ తెలుగు యువత అధ్యక్షులు కొత్తకోట హరికృష్ణ, చికెన్ ఈరన్న, డిష్ వెంకటేష్,కంబదహాల్ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు సత్యనారాయణ రెడ్డి,కురువ రాముడు, యాకోబు, నాగరాజు దస్తగిరి బోయ చిన్న ఆంజనేయులు ముక్కెర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ మొదటి విడత పోలింగ్ కు కట్టుదిట్టమైన భద్రత:జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఐపీఎస్



రాజన్న సిరిసిల్ల ప్రతినిది ఉదయం న్యూస్

డిసెంబర్ 10:మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు జరుగు మండలాలలో ఎన్నికలు పురస్కరించుకొని బందోబస్త్ కు వచ్చిన పోలీస్ సిబ్బందికి ఆయా పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ జరుగు సమయంలో,ఓట్ల లెక్కింపు సమయంలో పోలీస్ అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యలు తీసుకోవాలన్నారు ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో రూట్ మొబైల్ పోలీస్ అధికారులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ పోలింగ్ కేంద్రాలు,ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్తపడాలన్నారు. ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమచారం అందించాలన్నారు. ఎస్పీ వెంట రూరల్ సిఐ మొగిలి పోలీస్ వేములవాడ సిఐ, ఎస్సైలు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ప్రశాంత ఎన్నికల నిర్వహిణకు పటిష్టమైన భద్రత ఏర్పాటు జిల్లా ఎస్పీ.సునిత రెడ్డి, ఐపీఎస్.

ఉదయం న్యూస్ వనపర్తి.

1050 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో మూడు అంచెల భద్రత.

ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావులేదు. ఎన్నికల విధులలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి.

ఎన్నికల ప్రవర్తన నియమావళిని అతిక్రమిస్తే కఠినంగా వ్యవహరిస్తాం.

అధికారులు, సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ.

వనపర్తి జిల్లా పరిధిలో జరుగుతున్న గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ శ్రీమతి డి.సునిత రెడ్డి, ఐపీఎస్.,తెలిపారు.

బుధవారం రోజు జిల్లా కేంద్రంలోని నాగవరం ఇందూ గార్డెన్ ఫంక్షన్ హాలులో ఎన్నికల బందోబస్తు నిర్వహించే పోలీసుఅధికారులు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.

మొదటి విడత స్థానిక సర్పంచ్ ఎన్నికలు





గురువారం రోజు వనపర్తి జిల్లాలో పెద్దమందడి, ఖిలాఘనపూర్, గోపాల్ పేట్, రేవల్లి, ఎదుల మండలాలలో మొత్తం 87 గ్రామ పంచాయితీలకు గాను 5-ఏకగ్రీవం కాగా, 82 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయని, 1050 మంది పోలీస అధికారులు సిబ్బందిచే ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు అన్నిరకాల పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి,ఐపీఎస్. తెలిపారు. ఈ సందర్భంగా బందోబస్తు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ... ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్ల వద్ద శాంతిభద్రతలు పటిష్టంగా ఉండేలా క్రమశిక్షణతో పనిచేయాలని ఎస్పీ ఆదేశించారు. ఉదయం ప్రారంభం నుంచే ప్రతి పోలీసు సిబ్బంది తమ డ్యూటీ పోస్టులకు చేరుకుని, ఓటర్లు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.

పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో గుంపులు గుమికూడడం పూర్తిగా నిషేధించబడిందని, అనుమానాస్పద వ్యక్తులు లేదా చర్యలు గమనిస్తే వెంటనే స్పందించాలని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలోఅదనపు పికెటింగ్, స్ట్రైకింగ్ ఫోర్సులు, వీడియో రికార్డింగ్ వంటి ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతంలో ప్రచార సామగ్రి, పార్టీ చిహ్నాలు, మొబైల్ ఫోన్లు తీసుకురావడం అనుమతించబడదని స్పష్టం చేశారు మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేయాలని ఎన్నికల సమయంలో ఉద్రిక్తత సృష్టించడం, గుంపులు గుమికూడడం, ఓటర్లపై ఒత్తిడి చేయడం వంటి చర్యలు జరుగుతే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి ప్రకారం విజయోత్సవ ర్యాలీలు నిషేధించబడ్డాయని కూడా గుర్తుచేశారు. మద్యం, డబ్బుల పంపిణీ చేసినా, ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ఆదోని జిల్లాగా ప్రకటించినవరకు అందరూ సహకరించాలి



ర్యాలీ లో కూటమి నాయకులు వైసిపి నాయకులు స్వచ్ఛంద సంస్థలు

**కౌతాళ ఉదయం న్యూస్**: ఆదోని జిల్లాగా ప్రకటించేంతవరకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లాగా ప్రకటిస్తే ఎన్నో గ్రామలు అభివృద్ధి చెందుతాయని కూటమి నాయకులు వైసిపి నాయకులు జగద్గురు ఖాదర్ లింగా స్వామి ధర్మకర్త మున్న భాష రైతు సంఘం నాయకులు ర్యాలీలో పేర్కొన్నారు.
కౌతాళం మండల జాయింట్ యాక్షన్ కమిటీ పూర్తిగా మద్దతు తెలుపుతుందని కమిటీ కన్వీనర్ మారుతి మోహన్, ఫెర్టిలైజర్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు శేశిరెడ్డి, సర్పంచ్ పాల్ దినకర్, రైతు కూలీ సంఘం మండల కార్యదర్శి జగదీష్, గోల్డ్ షాప్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణాచారిలు ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ఈరన్న కట్ట దగ్గర నుంచి భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నాయకులు ప్రతిభ హై స్కూల్, జె కె ఎల్ ఎస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని జిల్లా సాధనకై ప్రతి ఒక్కరు పోరాడాల్సిన అవసరం ఉందని.ప్రతి ఒక్కరు జిల్లా కోసం
పోరాడాలని జిల్లా అయితే ఎన్నో పరిశ్రమలు, సంస్థలు అభివృద్ధికి నాంది పలుకుతాయని జిల్లా అయితే మనకు 28 కిలోమీటర్ల లోపు అనుకూలంగా ఉంటుందని ఎన్నో పనులు సౌకర్యంగా సాగుతాయని తెలిపారు. ఆదోని సెకండ్ బాంబే అన్నారు గానీ అభివృద్ధికి తూట్లు పడుతున్నాయని భారీగా వెనకబడిన ప్రదేశంగా నిలిచిపోయిందని ప్రతి ఒక్కరూ సహకరించి పోరాడి జిల్లాగా ప్రకటించేంతవరకు ఉద్యమాన్ని కొనసాగించాలని కోరారు. ఈ ర్యాలీకి వ్యాపారస్తులు అన్ని పార్టీల నాయకులు స్వచ్ఛంద సంస్థలు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువతి యువకులు విద్యార్థి సంఘాలు,అందరూ తమ వంతుగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొని జయప్రదం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# వైసిపి గ్రామ కమిటీల ఏర్పాటు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం. దమ్మనపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఏర్పాటు చేయుటకు. వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి . జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు రాజీవ్ భాషా.మండల ఉపాధ్యక్షులు .చేన్ను రాజశేఖ. వైసిపి నాయకులు . బయన్న రమణారెడ్డి. వెంకటేశ్వర్లు ఎంపీటీసీ. సీతారామిరెడ్డి.బి ఎల్లారెడ్డి. ముని రెడ్డి. లక్కినేని ఓబయ్య ప్రసా దు శ్రీనివాసులు. బతల గురుస్వామి.పి .కృష్ణారెడ్డి. పీరయ్య. శివయ్య. రంగనాయకులు. శివారెడ్డి. గురు శంకర్. బాలుడు.ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాల్లోని కి .పోయి వారితో అక్కడే రచ్చబండ సమావేశాన్ని ఏర్పాటు చేసి.ప్రజాస్వామ్య పద్ధతిలో పంచాయితీ కమిటీలను. ఏర్పాటు చేయాలని చెప్పడం జరిగిందని అందులో భాగంగానే వివిధ రకాలైన కమిటీలను వైయస్సార్ పార్టీకి అంకిత భావంతో పనిచేసే కార్యకర్తలను ఎన్నుకొని. మన పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి ప్రత్యేకమైన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని. గతంలో మాదిరి కాకుండా ప్రతి కార్యకర్తలకు న్యాయం చేస్తామని చెప్పడం జరిగిందని.ఈ కూటమి ప్రభుత్వం ఎలక్షన్లకు ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చలేదని. అన్ని రంగాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని. విద్యార్థులు. రైతులు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆరోగ్యశ్రీ రాష్ట్రంలో సరిగా పనిచేయడం లేదని. గతంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు నవరత్నాల కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరికి అన్ని సంక్షేమ పథకాలను బటన్ నొక్కి లబ్ధిదారుల.వారి అకౌంట్లోనే నేరుగా వేసేవారని. ఈనాడు వ్యాపార రంగం. రియల్ ఎస్టేట్. మరియు బేల్దారులు. కార్పెంటర్ లు . పెయింటర్లు.చేతి వృత్తుల వారికి పనులు లేక అవస్థలు పడుతున్నారని. కావున ప్రజలు ఇప్పుడు మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని గట్టిగా కోరుతున్నారని ఆయన అన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూలతలు శాస్త్రవేత్త తిరుపతి రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**





ఆయిల్ పామ్ ఆయిల్ సాగు విస్తరణకు అనుకూలతలు , ప్రతికూలతలపైన అధ్యయనం చేయుటకు జాతీయ ఆయిల్ పామ్ పరిశోధన సస్థానం, పెదవేగి ఏలూరు జిల్లా నుండి వచ్చిన శాస్త్రవేత్త తిరుపతి రెడ్డి అట్లూరు, బద్వేల్, బి. కోడూర్ , కలసపాడు మండలాల్లో మంగళవారం పర్యటించి, రైతులతో చర్చించారు. బి కోడూర్ మండలం మెకావారిపల్లె రైతు సేవ కేంద్రం, కలసపాడు మండలం లోని మహానందిపల్లె రైతుసేవా కేంద్రం లో స్థానిక ఉద్యానాధికారి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి రైతులతో చర్చించారు . ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పామ్ ఆయిల్ పంట అనేది ఏకరాలో అధిక నూనె దిగుబడిని ఇచ్చే ఒక బాహువార్షిక పంట. నూనెల దిగుమతి భారం తగ్గించుకొనుటకు రైతుల ఆదాయం పెంచుటకి కేంద్ర ప్రభుత్వం చే సాగును ప్రోత్సహించ బడుతున్నది. దీని సాగు విస్తరణ అనేది వాతావరణ పరిస్తితి అంటే గాలిలో వుండే తేమ శాతం, సరాసరి కురిచే వర్షపాత వివరాలు, ఉష్ణోగ్రత , నేల స్వభావం , నీటి లభ్యత, ప్రస్తుతం వుండే నీటివనరులు వంటి అంశాలపైన ఆదారపడి వుంటుంది. ఈ వివరాలను రైతులని అడిగి తెలుసుకోవాడమే కాకుండా సంబంధిత వివరాలతో కూడిన డాటాను సంబధిత అడికారులనుంది తీసుకోవడం జరిదినది.ఈ పంట బెట్టను తట్టుకోలేదు. బెట్ట పరిస్తుతులలో దిగుబడి పైన ప్రభావం పడుతుంది.సంవత్సరం పొడవునా నీరు ఇవ్వగలిన, నీరు నిల్వ వుండని , అదిక సేంద్రీయ కర్బనం వుండే నెలలు సాగు కి అనుకూలం అని తెలిపారు. ప్రభుత్వం ద్వారా అందె ఆర్థిక సాంకేతిక ప్రోత్సాహకాలు, ,మార్కెటింగ్ వంటి విషయాలను వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో బద్వేల్ ఉద్యానధికారి జయ భారత్ రెడ్డి,సంబడిత రైతు సేవ కేంద్ర సహాయకులు , రైతులు పాల్గొన్నారు.

# 31నుంచి జనవరి 4 వరకు విశాఖలో జరిగే సిఐటియు జాతీయ మహాసభలు జయప్రదం చేయండి.

## బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మహాసభలు కరపత్రాల ఆవిష్కరణ.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




బద్వేలు నాలుగు రోడ్ల కూడలి లో మంగళవారం బిల్డింగ్ కార్మికుల అడ్డా వద్ద డిసెంబర్ 31 తేదీ నుంచి జనవరి 4 తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు 18వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని ఏపీ బిల్డింగ్ఏ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ కన్వీనర్ యం.చిన్ని మాట్లాడుతూ 2025 డిసెంబర్ 31 తేదీ నుంచి 2026 జనవరి 4 వరకు జాతీయ మహాసభలు విశాఖపట్నంలో జరగనున్నాయన్నారు. ఈ మహాసభలకు దేశ వ్యాప్తంగా 2 వేల మంది ప్రతినిధులు, 10 దేశాలు నుంచి కార్మిక సంఘాల నాయకులు హాజరు కానున్నారన్నారన్నారు. జనవరి 4 తేదీన లక్ష మందితో బహిరంగ సభ జరగనుందని తెలిపారు. డిసెంబర్ 27 నుంచి జనవరి 2 తేదీ వరకు సాంస్కృతిక ఉత్సవాలు జరగనున్నాయని తెలిపారు. సాంస్కృతిక ఉత్సవాలకు ప్రముఖ సినీ నటులు ప్రకాశ రాజ్, సుద్దాల అశోక్ తేజ్, సింగర్ మంగ్లీ మరి కొంతమంది హాజరు కానున్నారని తెలిపారు. బద్వేలు పట్టణంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జనవరి 4 తేదీన జరగనున్న బహిరంగ సభను, సాంస్కతిక ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. మహాసభల్లో కార్మికులను బానిసలుగా చేసే లేబర్ కోడ్లు రద్దు కోసం, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనీ, కనీస వేతనం నెలకు రూ.26,000/-లు ఇవ్వాలనీ, స్కీం వర్కర్లను, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, డైలీవేజ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలనీ,బిల్డింగ్ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలనీ, బిల్డింగ్ కార్మికుల పెండింగ్ క్లైమ్ లను పరిష్కరించాలని, హమాలీ, ఆటో, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ తదితర అసంఘటిత రంగ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలనీ, విద్యా, వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగించాలనీ, కనీస పెన్షన్ నెలకు రూ.9 వేలు ఇవ్వాలనీ, ఓపిఎస్ను అమలు చెయ్యాలనీ, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చెయ్యాలనీ మహాసభల్లో తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. మహాసభలకు అన్ని వర్గాలు ప్రజలు,కార్మికులు సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భవన
నిర్మాణ కార్మిక సంఘం పట్టణ నాయకులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంటలో కోతి దాడి: 8 మందికి తీవ్ర గాయాలు...

**రేణిగుంట:డిసెంబర్10, ఉదయం న్యూస్ ప్రతినిధి**





తిరుపతి జిల్లా రేణిగుంట మండలం ఓల్డ్ చెక్ పోస్ట్ సమీపంలోని ఆర్ ఈ రైల్వే క్వార్టర్స్, ఇన్ఫాంట్ జీసస్ స్కూల్ వెనుక కోతుల హల్చల్ చేత 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. మెడ చెవులు కొరికి వేస్తూ దాడి చేసిన కోతులు నివాసితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. పాత రైల్వే క్వార్టర్స్ లో భద్రత లోపం కారణంగా ఈ ఘటన జరిగింది.

**ఘటన వివరాలు:**

గుంపులా దాడి చేసిన కోతులు మహిళలు పిల్లలను కూడా లక్ష్యంగా చేసుకుంటున్నాయి.

గాయపడిన వారు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కొందరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు భయంతో రాత్రంతా లేచి ఉంటున్నారు రక్షణకు డిమాండ్లు చేస్తున్నారు.

**అధికారుల స్పందన:**

పంచాయితీ అధికారులు "మాకు సంబంధం లేదు"అంటూ బాధ్యత తప్పించుకున్నారు. వారు అటవీ శాఖ అధికారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. రైల్వే శాఖ భద్రత చర్యలు కోతులను తరిమి వేసే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలి...

## రెవెన్యూ భూసమస్యలు మరియు రీ సర్వే అంశాలపై సమీక్షా...

జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి డిసెంబర్ 10: ఉదయం న్యూస్ ప్రతినిధి**




జిల్లాలోని డివిజనల్, మండల స్థాయి రెవెన్యూ అధికారులతో ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్షీ,జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్. వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు జిల్లాలోని. డివిజనల్, మండల రెవెన్యూ అధికారులు ల్యాండ్ అండ్ సర్వేయర్లతో రెవెన్యూ అంశాలు, భూసమస్యలపై సంబంధిత అధికారులతో పి ఎమ్ ఎ వై హౌసింగ్ లకు సంబంధించి పోసిషన్ సర్టిఫికెట్స్, రెవెన్యూ మరియు రీ సర్వే, ల్యాండ్ అలినేషన్, ప్రైవేట్ ల్యాండ్ 22 ఏ, ల్యాండ్ రెగ్యులర్జేషన్, అసైన్మెంట్ ల్యాండ్స్, ఇనాం, ఆర్ ఓ ఆర్ - వెబ్ ల్యాండ్, మాటేషన్ ఐ వి ఆర్ ఎస్, ఎలక్షన్స్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిస్కార వేదికకు వచ్చు అర్జీలు అధిక మొత్తంలో రెవెన్యూ, భూసమస్యలు, పి ఎమ్ ఎ వై హౌసింగ్ లకు సంబంధించి పోసిషన్ సర్టిఫికెట్స్, రెవెన్యూ మరియు రీ సర్వే, ల్యాండ్ అలినేషన్, ప్రైవేట్ ల్యాండ్ 22 ఏ, ల్యాండ్ రెగ్యులర్జేషన్, అసైన్మెంట్ ల్యాండ్స్, ఇనాం, ఆర్ ఓ ఆర్ - వెబ్ ల్యాండ్ లపై వస్తున్నాయన్నారు. అర్జీలను నిర్ణయించిన కాలంలోపల డివిజన్ స్థాయిలో పరిస్కారం అయ్యో సమస్యలను డివిజనల్ అధికారులు, మండల స్థాయిలో తహసీల్దార్లు పరిష్కారం చూపాలన్నారు. అలాగే అధిక మొత్తంలో రెవెన్యూ, భూసమస్యలపై కోర్టు కేసులు నమోదు అవుతున్నాయని వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలను కోరి అర్జీలను సమర్పించువారికి సకాలంలో కుల ధ్రువీకరణ పత్రాలను అందేలా చూడాలన్నారు. రెవిన్యూ, భూసమస్యలు, ఇతరత్రా పనులపై కార్యాలయాలకు వచ్చు ప్రజలతో మర్యాద పూర్వకంగా మాట్లాడాలన్నారు. వారి సమస్యలను సవదానంగా వింటూ సమస్యలను గడువులోగా పరిస్కారం చేస్తామనె భరోసా కల్పించాలన్నారు. అప్పుడే వారికి మనపై ప్రభుత్వం పై నమ్మకం కలుగుతుందన్నారు. డివిజనల్, మండల స్థాయిలో సంబంధిత అధికారులపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని అలాగే తహసీల్దార్లు, సర్వేయర్లు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి,రోజ్ మాండ్, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్ డి ఓ లు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, జిల్లా ల్యాండ్ అండ్ సర్వే అధికారి అరుణ్ కుమార్, జిల్లాలోని తహసీల్దార్లు, సర్వేయర్లు, కలెక్టరేట్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం ప్రాజెక్ట్**




సుండిపెంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. పద్మ గారి అధ్యక్షతన రాజనీతి శాస్త్రము మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఎస్. మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి మానవ హక్కులు అత్యంత ముఖ్యమైనవని వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచంలోని పౌరులందరికీ ఆయా దేశాలు హక్కులను కల్పించాలని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ అయినటువంటి డాక్టర్ ఎం. బుచ్చయ్య గారు మాట్లాడుతూ ప్రతీ పౌరుడు తమ హక్కులతోపాటు బాధ్యతలను కూడా తెలుసుకొని వాటిక అనుగుణంగా మసులుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే రాజన్న,శ్రీమతి టీ. ఇందిరా ప్రియదర్శిని, కుమారి షాహిదా, డాక్టర్ వై కిరణ్ కుమార్, శ్రీమతి మీనాక్షి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# రామకృష్ణ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం



నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్

రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు అంతర్జాతీయ మన హక్కుల దినోత్సవం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని కళాశాల అధినేత డాక్టర్ జి రామకృష్ణారెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మానవులు ప్రతి ఒక్కరూ తమ హక్కులను వినియోగించుకోవాలని అన్నారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా అదనపు పోలీస్ సూపరింటెండెంట్ ఎన్. యుగేంద్ర బాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని కామర్స్ మరియు మేనేజ్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ ఎం. ఇంటియాజ్ అహ్మద్ విజయవంతంగానిర్వహించారు.కార్యక్రమం మానవ హక్కుల దినోత్సవ పరిచయంతో ప్రారంభమైంది. అనంతరం ప్రార్థనా గీతం జరిగింది. తరువాత విద్యార్థుల ప్రసంగాలు ప్రారంభమయ్యాయి. విద్యార్థులు మానవ హక్కుల దినోత్సవ చరిత్రను వివరించారు.తరువాత అధ్యాపకుల ప్రసంగాలు జరిగాయి. శ్రీమతి ఎం. రత్నారెడ్డి మానవ హక్కులు ఎలా పుట్టుకొచ్చాయో వివరించారు. తరువాత మా డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి మాట్లాడారు. సర్ సోషల్ మీడియా యొక్క నిబంధనలు, షరతులు మరియు వాటి వినియోగంపై మాట్లాడారు.నేటి యువత ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియా వేదికలకు బాగా అలవాటు పడుతున్నారని చెప్పారు. ఇవి వినోదం కోసం మాత్రమే వాడితే అలవాటు అయిపోతుందని హెచ్చరించారు. అయితే సమాజంలో జరుగుతున్న విషయాలను తెలుసుకోవడానికి ఇవి ఉపయోగపడతాయని కూడా చెప్పారు. కానీ వాడకం పరిమితుల్లో ఉండాలని సూచించారు. ఏదైనా అంగీకరించే ముందు నిబంధనలు చదవడం ప్రతి మనిషి ప్రాథమిక హక్కు అని అన్నారు.తరువాత ముఖ్య అతిథి శ్రీ ఎన్. యుగేంద్ర బాబు గారు మానవ హక్కుల చరిత్రను చాలా బాగా వివరించారు. పూర్వం మనుషులకు సమాన హక్కులు లేవని చెప్పారు. యునైటెడ్ నేషన్స్ చరిత్ర, చార్టర్ గురించి మాట్లాడారు. మన హక్కులు రాజ్యాంగంలో పొందుపరచబడ్డాయని చెప్పారు. విద్యార్థులు బాధ్యతాయుతంగా ఉండాలని సూచించారు. బాగా చదివి విజయాన్ని సాధించాల్సిందిగా ప్రోత్సహించారు. చైర్మన్ చాలా క్రమశిక్షణ గల వ్యక్తి అని, ప్రతి విద్యార్థి కలలను నెరవేర్చే విధంగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. హక్కులు, బాధ్యతలు రెండూ సమానంగా ముఖ్యమని చెప్పారు. పోలీసులు అవసరం లేని సమాజాన్ని మనమే నిర్మించాలని చెప్పారు. ముందు రోజుల్లో ఉద్యోగాలు దొరకడం కష్టమని, ఇప్పుడు క్యాంపస్ ప్లేస్‌మెంట్ల ద్వారా మంచి అవకాశాలు వస్తున్నాయని చెప్పారు.ఓటు హక్కు గురించి కూడా చెప్పారు. పూర్వం అమ్మాయిలు ఇళ్లలోనే ఉండేవారని, ఇప్పుడు పరిస్థితులు మారాయని వివరించారు. మానవ హక్కులు ఉల్లంఘించబడితే జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. మానవ హక్కులు 30 ఆర్టికల్స్‌లో స్పష్టంగా పేర్కొనబడ్డాయని తెలిపారు.

తరువాత చైర్మన్ సార్ ప్రసంగించారు. మానవ హక్కుల

దినోత్సవం విజయవంతంగా నిర్వహించబడిందని తెలిపారు. బిజీ షెడ్యూల్‌లోనూ ముఖ్య అతిథి గారు వచ్చి విద్యార్థులకు మార్గదర్శకత్వం ఇవ్వడం ఎంతో ప్రాముఖ్యమైందన్నారు.

విద్యార్థులు మానవ హక్కులు, బాధ్యతలు గురించి స్పష్టంగా తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్ పౌరులని అన్నారు. మనం చేసే పనులు సమాజంపై సానుకూల ప్రభావం చూపాలని చెప్పారు. ఫిర్యాదు చేస్తే ఆ ఫిర్యాదు సరైనదా కాదా అన్నది కూడా పరిశీలించాల్సిన బాధ్యత మనదేనని చెప్పారు.తల్లిదండ్రులు ఎంత కష్టపడి విద్యార్థులను చదువు కోసం పంపుతున్నారో గుర్తుంచుకోవాలని తెలిపారు. హక్కులతో పాటు బాధ్యతలు కూడా చాలా ముఖ్యమని అన్నారు. 75% హాజరు ఉంటేనే రీయింబర్స్‌మెంట్ లభిస్తుందని చెప్పారు.విద్యార్థులు ప్రేమ వివాహాల వల్ల తమ భవిష్యత్తును చెడగొట్టుకుంటున్నారని, కెరీర్‌పై దృష్టి పెట్టాలని హెచ్చరించారు. ఈ రకమైన కార్యక్రమాలు విద్యార్థులను సానుకూల దిశగా ఆలోచింపజేస్తాయని చెప్పారు. అన్ని విషయాలలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# వనపర్తి జిల్లాలో గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల నిర్వహణ బ్యాలెట్ బాక్స్ లతో తరలి వెళ్తున్న పోలింగ్ సిబ్బంది.

ఉదయం న్యూస్ వనపర్తి.



గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల నిర్వహణ బ్యాలెట్ బాక్సులతో తరలి వెళ్ళిన పోలింగ్ సిబ్బంది. ఎన్నికలు పారదర్శకంగా స్వేచ్ఛాయుత ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాము. ప్రజలు నిర్భయంగా నచ్చిన వారికి ఓటు వేయండి- వనపర్తి జిల్లా ఎన్నికల అథారిటీ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.....వనపర్తి జిల్లాలో నిర్వహిస్తున్న మొదటి విడత5 మండలాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగాచేయడం జరిగిందని ప్రజలు తమ అమూల్యమైన ఓటును తమకు అభ్యర్థికి వేసుకోవాలని వనపర్తి జిల్లా ఎన్నికల అథారిటీ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా. భయభ్రాంతులకు గురికాకుండాతమకు నచ్చిన అభ్యర్థిని ఓటు వేసుకోవాలని సూచించారు.( నేడే బుధవారం) గోపాల్పేట. ఏదుల. మండలాలలోని ఎంపీడీవో కార్యాలయాల ఆవరణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఏదుల మండలంలో 11 గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాలు 100 వార్డు మెంబర్లు గోపాల్పేట మండల పరిధిలోని 13 సర్పంచి స్థానాలకు 119 వార్డు మెంబర్లు రేవల్లి మండలం లోని 78 వార్డు మెంబర్లు పెద్దమందడి మండలం 22 సర్పంచి 180 వార్డు మెంబర్లు. ఖిల్లా గణపురం మండలం 27 సర్పంచి 198 వార్డు మెంబర్లు స్థానాలకు గురువారం ఎన్నికలు నిర్వహించేందుకు గాను పోలింగ్ సిబ్బంది మెటీరియల్ తీసుకొని తరలి వెళ్లారు....

## ఎస్ఈసీ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్




డిసెంబర్ 10 :రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ ఈ సీ) నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా బుధవారం రోజు కోనరావుపేట, చందుర్తి, వేములవాడ రూరల్ మండలాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు

ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఎస్ఈసీ ఆదేశాల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు ఇంక ఇతర సామగ్రి సరిచూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు.ఆయా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఏఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, డీవీహెచ్ఓ రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తహసీల్దార్లు ఎంపీడీఓలు ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# హక్కులు లేని మనిషి బానిసతో సమానం -

సెట్కూరు సీఈఓ డా. వేణు గోపాల్.

నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్




యువజన సంక్షేమ శాఖ, సెట్కూరు ఆధ్వర్యంలో ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల, అయ్యలూరు, నంద్యాల లో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంలో సెట్కూరు సీఈఓ డా. వేణు గోపాల్ మాట్లాడుతూ, మనిషి స్వతంత్రంగా జీవించేందుకు హక్కులు అనివార్యమని, హక్కులు లేని మనిషి బానిసలా ఉన్నట్లేనని పేర్కొన్నారు.ప్రపంచంలోని ప్రతి వ్యక్తి వివక్ష లేకుండా సమాన హక్కులతో జీవించాలని ఐక్యరాజ్యసమితి 1948 డిసెంబర్ 10న పారిస్‌లో సభ్య దేశాలంతా ఓ కీలక ఒప్పందంపై సంతకం చేసినట్లు గుర్తుచేశారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం మానవ హక్కుల దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకొంటున్నారు అని తెలియజేశారు.మన దేశానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు డాక్టర్ హన్సా జీవరాజ్ మెహతా సహా వివిధ దేశాల మేధావులు కలిసి మానవ హక్కుల సార్వజనీన ప్రకటనను రూపొందించారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఒక ముఖ్య అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకుని ఐక్యరాజ్యసమితి అమలు చేస్తుండగా, ఈ సంవత్సరం "మానవ హక్కులు, మన రోజువారీ అవసరాలు" అనే నినాదంతో వివిధ కార్యక్రమాలు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.

డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ భారతదేశంలో మానవ హక్కుల పరిరక్షణ చట్టం 1993లో ఆమోదించబడినదని, ఆ చట్టాన్ని 2006 లో సవరించి మార్పులు చేసినట్లు, మానవ హక్కుల పరిరక్షణకు సంబంధించి ఇండియా మానవ హక్కుల కమిషన్ బాధ్యత వహిస్తున్నదని వివరించారు.మానవ హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యతగా వెల్లడించారు.

కళాశాల చైర్మన్ వెంకట రామి రెడ్డి మాట్లాడుతూ మానవ హక్కుల గురించి తెలుసుకోవడమే కాదు, వాటిని సద్వినియోగ పరుచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, హక్కుల గురించి తెలుసుకుంటేనే అన్యాయాన్ని ప్రశ్నించే తత్వం అలవడుతుందని తెలిపారు.

తదుపరి మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ప్రసంగ, వ్యాస రచన పోటీలను నిర్వహించిన విజేతలకు మెమెంటో మరియు ప్రశంసా పత్రాలు బహుకరించడమైనది. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ హరి ప్రసాద్ రెడ్డి, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి భాస్కర్ రావు, సెట్కూరు పర్యవేక్షకులు శ్రీ శ్యాం బాబు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల ఎన్నికలలో నిజాయితీపరులను.. ప్రజల మధ్య ఉన్న వారిని..... అలాగే ఊరికి సేవ చేసే వారినే గెలిపించండి.

ఉదయం న్యూస్ వనపర్తి.



అఖిలపక్ష ఐక్యవేదిక పిలుపు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, రేపు జరగబోయే తొలి విడత ఎన్నికలలో ప్రజలంతా ఏకమై మంచివారినే గెలిపించాలని, మందుకు, డబ్బుకు ఆశపడకుండా, పార్టీలు చూడకుండా మీ కొరకై ప్రశ్నించే, ప్రజల క్షేమం, గ్రామం బాగు చూసే వ్యక్తినే గెలిపించాలని పిలుపునిస్తూ, డబ్బులకు ఓటు వేస్తే మనం పని అడగలేము అని స్వచ్ఛందంగా ఓటు వేసి గెలిచిన తర్వాత పనిచేయకుంటే, ఊరి మధ్యలో చెవి పట్టుకుని అడిగే ధైర్యం అనుకుంటుందని ప్రజలందరూ ధైర్యంగా ఓటు వేసి మంచివారిని గెలిపించాలని కోరుతున్నాము. మంచితనంగా మంచి వారికి ఓటు వేసి వారికి శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలుపుతూ డా" సతీష్ యాదవ్ (మాజీ కౌన్సిలర్) అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు.

# గడివేముల పోలీసు స్టేషన్ ఆకస్మిక తనిఖీ

## ఫ్యాక్షన్ మరియు సమస్యాత్మకమైన గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచండి.

నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్




నేడు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ నంద్యాల సబ్ డివిజన్ పరిధిలోని గడివేముల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ పరిసరాలు ,లాకప్ గదులు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.అనంతరం స్టేషన్ రికార్డులు, జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, ఎఫ్ఐఆర్ ఇండెక్స్, సి సి టి ఎన్ ఎస్ పనితీరు మరియు పెండింగ్ కేసుల వివరాలు మొదలగు రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో వివిద కేసులలో పట్టుబడిన వాహన వివరాలు కేసుల స్థితిగతులపై ఆరా తీశారు . రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకోవలసిన చర్యలు మరియు మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశిస్తూ సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణకు గ్రామాలలో అవగాహన కల్పించాలని ఆదేశించారు.సమస్యాత్మకమైన గ్రామాలపై ప్రత్యక నిఘా ఉంచి అక్కడ ఎలాంటి అల్లర్లు,గొడవలు జరుగకుండా ప్రత్యక శ్రేద్ధ తీసుకోవాలి. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు. నేర నియంత్రణలో సి సి కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి ఫిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి,క్షుణ్ణంగా విచారించి నిర్దిష్ట సమయంలో చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. పాత నేరస్థులు, నేర చరిత్రగల వారు, అనుమానితులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి.స్టేషన్ నందు 112 టోల్ ఫ్రీ నంబర్ కు ఉపయోగించే ట్యాబ్ లు,వాటిని సిబ్బంది ఉపయోగిస్తున్న పనితీరుపై ఆరా తీసి, బీట్ డ్యూటీలలో పోలీసులు తప్పనిసరిగా ఉపయోగించాలని పలు సూచనలు చేయడం జరిగింది.

# భూసార పరీక్షలు వాటి ఆవశ్యకత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

మద్దికేర:ఉదయం న్యూస్:

మండల కేంద్రమైన మద్దికేర లోని ఏపీ మోడల్ స్కూల్ నందు విద్యార్థులకు భూసార పరీక్షలు వాటి ఆవశ్యకతపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి రవి అధ్యక్షతన కర్నూలు భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ విస్తరణ అధికారులు కె. మొహమ్మద్,ఆసిఫ్ భాషా,శ్రీనివాసరాజు లు పాల్గొన్నారు.పాఠశాల యందు నందు 10,ఇంటర్ విద్యార్థులకు మట్టి నమూనా సేకరణ మరియు భూసార పరీక్ష ఆవశ్యకతపై విద్యార్థులకి శిక్షణ కార్యక్రమంను నిర్వహించి భూసార పరీక్ష కోసం మట్టిని సేకరించే పద్ధతిని డెమో ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.భూసార పరీక్షల వల్ల కలుగు ప్రయోజనాలు మరియు పంటలు సాగు చేసేటప్పుడు ఎరువుల యాజమాన్యం మోతాదు వాటిపై విద్యార్థులకు తెలియజేసారు.మట్టి నమూనా సేకరించి పరీక్ష చేయించుకోవడం వలన పంటను బట్టి తగిన మోతాదులో మందుల వాడటానికి ఉపయోగపడే విధంగా మట్టి నమూనా ప్రయోజనాల గురించి తెలియజేస్తూ,పంట పూర్తి అయిన తర్వాత పంట అవశేషాలను పొలంలో కాల్చకుండా ఎరువుగా తయారు చేసుకొని పొలంలో వాడుకునే విధంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో మద్దికెర ఏపీ మోడల్ స్కూల్ సైన్స్ టీచర్ షియాంజ్ భాను,అగ్రికల్చరల్ ఒకేషనల్ టీచర్ కె.కార్తీక్,స్కూల్ సిబ్బంది,విద్యార్థులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని జిల్లా సాధనకై రిలే నిరాహార దీక్షలు ప్రారంభం ...... విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల జేఏసీ

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది



, ఎమ్మిగనూరు ఆదోని జిల్లా సాధనకై విద్యార్థి యువజన ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించి వైయస్సార్ సర్కిల్ నందు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా లిఆదోని జిల్లా సాధన జేఏసీ గౌరవ అధ్యక్షులు కమల గణేష్ , సామాజికవేత మల్లెల గ్రూప్ అధినేత ఆల్ఫ్రెడ్ రాజుగారు, ఆదోని సాధన జేఏసీ నాయకులు సత్యనారాయణ రెడ్డి ,అశోక్ రెడ్డి , నూర్ అహ్మద్, రఘురామయ్య , దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు, ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ నాయకులు శేఖర్ నాయుడు , ఉదయ్ , కో కన్వీనర్ కృష్ణ ,అఫ్రిది , రఘు, ఖాజా మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలోని కర్నూల్ లోని పశ్చిమ ప్రాంతమైన ఆదోని ని జిల్లాగా ప్రకటించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని , పశ్చిమ ప్రాంతమైన పత్తికొండ ఆలూరు ఆదోని మంత్రాలయం ఎమ్మిగనూరు నియోజకవర్గాల లొ విద్యార్థులు మేధావులు ప్రజలు ప్రజాసంఘాల నాయకులు అనేక ఉద్యమాలు చేస్తున్న కూడా రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరిస్తూ పశ్చిమ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ పశ్చిమ ప్రాంత ప్రజలను మోసం చేస్తుందని వారు అన్నారు , మరియు లిఆదోని జిల్లాగా ప్రకటిస్తే ఐదు నియోజకవర్గలకు విద్య వైద్యం సాగు త్రాగునీరు పరిశ్రమలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదోని జిల్లాగా ఏర్పాటు చేసి పశ్చిమ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు ఇచ్చి అభివృద్ధి వైపు నడిపించాలని ఆర్డీఎస్ కుడి కాలువ, గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టులు సాగునీరు తాగునీరు అందుబాటులోకి రావాలన్నా పరిశ్రమల ఏర్పాటు యువతకు ఉపాధి పరిపాలన వికేంద్రీకరణ కై అక్షరాస్యత కలగాలని ప్రజలకు విద్యా వైద్యం పరిపూర్ణంగా అందుబాటులోకి రావాలంటే ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలనివారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన చేసి నాయకులు విష్ణు నాగరాజు ప్రజా సంఘాల నాయకులు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ప్రసాద్, బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, సిపిఐ ఎంఎల్ నాయకులు సత్యన్నా ,బాలరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు గిడ్డయ్య ఎమ్మార్పీఎస్ నవ్యాంధ్ర నాయకులు బతుకమ్మ చార్లెస్ బి ఎస్ ఎస్ బేడ బుడగ జంగాల రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి మాల మహానాడు నాయకులు నరసన్న, నరసప్ప సిపిఎంఎల్ నాయకులు అనిఫ్ జయన్న , మహిళా సంఘం నాయకురాలు వసుంధర దేవి, మానవ హక్కుల సంఘం దేవేంద్ర మూర్తి, అడ్వకేట్ నాయకులు తిమ్మప్ప , విరుపాక్షి , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు తుగ్గలి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఎంపిక



జడ్పీ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు చందు నాయక్.

తుగ్గలి:ఉదయం న్యూస్

: రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు తుగ్గలి హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు చందు నాయక్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం రోజున పగిడ్యాలలో జరిగిన అండర్ 18 బాలబాలికల ఖోఖో క్యాంపు పోటీలలో సత్తా చాటి,గుంటూరు జిల్లాలోని చిలకలూరిపేట రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు హరికృష్ణ,సాయి,వంశీ లు పాల్గొంటారని ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ఆగస్టీన్,తుగ్గలి హై స్కూల్ ఉపాధ్యాయులు అభినందించారు.

# స్కిన్ కేర్‌తో.. కొరియన్ గ్లాసీ లుక్ సొంతం చేసుకోండి..!







కొరియన్ సినిమాలు, సిరీస్‌లు అంటే యువతలో మంచి క్రేజ్ ఉంటుంది. ఇక కొరియన్ అమ్మాయిల అందానికి ఎట్రాక్ట్ అవ్వనివారుండరు. అమ్మాయిలందరికీ.. కొరియన్ భామల్లా గ్లాసీ స్కిన్ సీక్రెట్‌తో మెరిసిపోవాలని కోరుకుంటారు. కొరియన్స్‌లా మృదువైన, స్పాట్‌లెస్ బ్యూటీ పొందడానికి స్కిన్‌కేర్ చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. అందాన్ని సంరక్షించుకోవడానికి.. కొరియన్స్ ఎలాంటి స్కిన్‌కేర్ పాటిస్తారో ఈ స్టోరీలో చూద్దాం.?

బియ్యం కడిగిన నీళ్లు.. మనం ముఖం శుభ్రం చేసుకోవడానికి ఫేస్‌వాష్‌లు, రకరకాల సబ్బులు వాడుతుంటాం. కాని కొరియన్ అమ్మాయిలు మాత్రం రైస్ వాటర్‌ను ఫేస్ వాష్‌గా వాడుతుంటారు. రైస్‌వాటర్ చర్మాన్ని ఎక్కువకాలం హైడ్రేట్‌గా ఉంచుతుంది. ఇది న్యాచురల్ క్లెన్సర్‌లా పనిచేస్తుంది. మీరు రైస్ వాటర్ తయారు చేసుకోవడానికి, ఒక కప్పు నీటిలో ఒక చెంచా బియ్యం వేసి అరగంట నాననివ్వాలి. ఆ తర్వాతా నీటిని వడకట్టి ముఖం శుభ్రం చేసుకోండి. ఈ నీటిని ఫేస్‌వాష్‌గా ఉపయోగిస్తే.. ముఖం తేమగా, హైడ్రేట్‌గా ఉంటుంది.

గ్రీన్‌టీ.. గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబయల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడమే కాకుండా చర్మాన్ని డిటాక్సిఫై చేస్తుంది. గ్లాస్ నీటిలో రెండు టీ స్పూన్ల గ్రీన్ టీ పొడి వేసి మరిగించి చల్లారనివ్వాలి. దీన్ని బ్రిడ్జ్ ఐస్ క్యూబ్ ట్రేలో పోసి ఫ్రీజర్‌లో ఉంచండి. ఈ ఐస్ క్యూబ్స్‌తో చర్మంపై బాగా మసాజ్ చేస్తే రంధ్రాలు తెరుచుకుని అందులోని మలినాలు విడుదలవుతాయి. ఇది కళ్లు, ముఖం వాపులు తగ్గి చర్మం కాంతివంతంగా, మెరిసిపోతుంది.?

తేనె, నిమ్మరసం మాస్క్. నిమ్మరసం, తేనె మాస్క్.. చర్మంపై పేరుకున్న మలినాలను, వ్యర్థ పదార్థాలను తొలగిస్తుంది. తేనె చర్మానికి తేమనందిస్తుంది. నిమ్మరసం టాన్ తొలగించి, స్కిన్ టోన్ లైట్ చేస్తుంది. రెండు టేబుల్ స్పూన్ల నిమ్మరసంలో ఒక టేబుల్ స్పూన్ తేనె కలపాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి.. 10–15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత మృదువుగా మర్దన చేయండి. ఆ తర్వాత చల్లటి నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. వారానికి రెండు సార్లు ఈ ప్యాక్ అప్లై చేస్తే.. మృదువైన, ప్రకాశవంతమైన చర్మం మీ సొంతం అవుతుంది.

గ్లోయింగ్ స్కిన్.. కొరియన్ మహిళలు తమ చర్మాన్ని మృదువుగా, ప్రకాశవంతంగా ఉంచుకోవడానికి పెరుగును ఎక్కువగా ఉపయోగిస్తారు. చర్మ సంరక్షణలో పెరుగు చాలా ముఖ్యమైన భాగం. పావు టేబుల్ స్పూన్ కస్తూరి పసుపులో రెండు టేబుల్ స్పూన్ల పెరుగు కలపండి. తర్వాత మృదువుగా మసాజ్ చేసి చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇది పొడి చర్మం ఉన్నవారి సహాయపడుతుంది. పెరుగు చర్మాన్ని హైడ్రేట్‌గా, తేమగా ఉంచుతుంది.

బంగాళదుంప.. స్కిన్ కేర్, ఫేస్ కేర్ అని చెప్పినప్పుడు మన దృష్టి అంతా ముఖంపైనే ఉంటుంది తప్ప కళ్ల గురించి పెద్దగా ఆలోచించం. బంగాళదుంపను తొక్క తీసి.. సన్న ముక్కలుగా కట్ చేయండి. వీటిని కళ్లపై ఉంచి రెస్ట్ తీసుకోండి. ఇలా చేస్తే.. కళ్లు రిలాక్స్ అవుతాయి, డార్క్‌సర్కిల్స్ దూరం అవుతాయి.

నైట్ మాస్క్.. కొరియన్లు.. రాత్రిపూట నిద్రపోయే ముందు ముఖాన్ని శుభ్రం చేసుకుని.. ఆలోవెరా జెల్‌ను అప్లై చేసుకుంటారు. ఆ మరిసటి రోజు చల్లటి నీళ్లతో ముఖం శుభ్రం చేసుకుంటారు. ఈ స్కిన్‌కేర్ చర్మ గాయాలు, నల్ల మచ్చలు, దురదలు, చర్మం సమస్యలను నయం అవుతాయి. కలబంద చర్మానికి పోషణ అందిస్తుంది.

షీట్‌మాస్క్.. కొరియన్ మహిళల చర్మ సంరక్షణలో షీట్ మాస్క్‌లకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ షీట్ మాస్క్‌లు చర్మం పొడిబారకుండా చేస్తాయి, చర్మాన్ని ఎల్లవేళలా హైడ్రేట్‌గా ఉంచుతాయి. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ షీట్ మాస్క్‌లు చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇవి చర్మానికి తేమనందించి, మృదువుగా మారుస్తాయి. ఇంట్లోనే లిప్‌బామ్.. ఇలా తయారు చేసేయండి..!గమనిక: నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.




## ఈ పాలు రోజూ తాగితే..






ఈ పాలు రోజూ తాగితే.. బరువు తగ్గడమే కాదు ఎముకలు బలంగా ఉంటాయ్..! ఈ మధ్యకాలంలో మొక్కల ఆధారిత ఆహారం బాగా ప్రాచుర్యం పొందింది. ఆరోగ్యంపై శ్రద్ధ ఉన్నవారు, జంతు ప్రేమికులు.. ఆవు, గేదె పాలు, గుడ్లు వంటి జంతు ఉత్పత్తులకు దూరంగా ఉంటున్నారు. ఆవు, గేదె పాలకు బదులుగా.. సోయా పాలు, బాదం మిల్క్, కొబ్బరి పాలు తీసుకుంటున్నారు. వీటిలో ఎక్కువమంది బాదం పాలను ఇష్టపడుతుంటారు. బాదం పోషకాల స్టోర్ హౌస్. దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి, లాక్టోస్ ఫ్రీ. బాదం పాలు రోజూ తాగితే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయో ఈ స్టోరీలో చూద్దాం.

కాల్షియం రిచ్.. బాదం పాలలో కాల్షియం మెండుగా ఉంటుంది. ఇది రోజువారీ అవసరాలలో 37% వరకు అందిస్తుంది. ఇది సాధారణ పాల కంటే కూడా ఎక్కువ. బాదంలో విటమిన్ డి కూడా సమృద్ధిగా ఉంటుంది. విటమిన డి కాల్షియం శోషణకు సహాయపడుతుంది. విటమిన్ డి, కాల్షియం ఎమకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి.

మెగ్నీయం మెండుగా.. బాదం పాలలో మెగ్నీషియం కూడా అధికంగా ఉంటుంది. . మెగ్నీషియం కండరాల పనితీరు, రక్తంలో చక్కెర నియంత్రణ, హైపర్‌టెన్షన్ కంట్రోల్ చేయడానికి, ఎముక, ప్రొటీన్, ఏర్పడటానికి సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునేవారు బాదం పాలు తాగితే మంచిదని నిపుణులు చెబుతున్నారు. బాదం పాలలో కేలరీలు తక్కువగా ఉంటాయి. దీనిలో ఆరోగ్యకరమైన, అసంతృప్త కొవ్వులు ఉంటాయి. ఇది దీర్ఘకాలంలో బరువు తగ్గడానికి సహాయపడుతుంది. బాదం పాలు కాఫీ మరియు టీలకు కూడా గొప్ప ప్రత్యామ్నాయం. బ్లడ్ షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది.. బాదం పాలు బ్లడ్ షుగర్ లెవల్స్‌ను అంతగా పెంచదు. ఈ పాలలో కార్బోహైడ్రేట్లు ఉండవు, ఇది రక్తంలో చక్కెర, ఎనర్జీ స్పైక్‌లకు తగ్గిస్తుంది. బాదంలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా తక్కువగా ఉంటుంది. షుగర్ పేషెంట్స్, పీసీఓఎస్‌తో బాధపడేవారు బాదం పాలు తాగితే మంచిదని నిపుణులు అంటున్నారు.యాంటీఆక్సిడెంట్ రిచ్.. బాదం పాలలో విటమిన్ ఇ మెండుగా ఉంటుంది, ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పని చేస్తుంది.

## పరగడపున వెల్లుల్లి తింటే



బరువు తగ్గడానికి చాలా మంది ట్రై చేస్తుంటారు. అలాంటప్పుడు కొన్ని టిప్స్ పాటించాలి. అందులో ఒకటి వెల్లుల్లి తినడం. బరువు తగ్గడమనేది చాలా ముఖ్యం. అదే విధంగా బెల్లీ ఫ్యాట్‌ని తగ్గించడం కూడా కష్టమైన పని. ఎంతో కష్టపడితేనే బెల్లీని తగ్గించుకోవచ్చు. ప్రతి ఒక్కరికి బరువు తగ్గించే జర్నీలో ఫుడ్, వర్కౌట్ కీ రోల్ పోషిస్తాయి. 70 శాతం ఆహారంతో, 30 శాతం వర్కౌట్‌ని బరువు తగ్గించుకోవచ్చు. అలాంటి బరువు తగ్గించే పదార్థాల్లో వెల్లుల్లి కూడా ఒకటి.వెల్లుల్లితో బెనిఫిట్స్.. వెల్లుల్లి తీసుకుంటే ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఇది రక్తనాళాల్లో సజావుగా రక్త సరఫరా చేస్తుంది. రక్తపోటుని తగ్గిస్తుంది. రక్తనాళాలు దెబ్బతినకుండా కాపాడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వెల్లుల్లిలో విటమిన్ బి6, విటమిన్ సి, ఫైబర్, కాల్షియం, మాంగనీస్ వంటి పోషకాలు ఉన్నాయి. కాబట్టి, వెల్లుల్లిని తీసుకోవడం వల్ల బరువు కూడా తగ్గడంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి.

వెల్లుల్లిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకుంటే అధిక బరువు తగ్గుతుంది. బరువు తగ్గడానికి చాలా మంది ఎన్నో ప్రయత్నాలు చేసి విసిగిపోతే.. ఈ టిప్ ఫాలో అవ్వండి. దీని కోసం పరగడపున వెల్లుల్లి తీసుకోవాలి. దీని వల్ల బాడీ ఫ్యాట్ తగ్గుతుంది. మీ శక్తి స్థాయిని పెంచి అదనపు కేలరీలని తగ్గిస్తుంది.

జీవక్రియ.. వెల్లుల్లిలోని పోషకాలు జీవక్రియని పెంచుతాయి. దీంతో బరువు తగ్గడం ఈజీ అవుతుంది. వెల్లుల్లిని ఖాళీ కడుపుతో తీసుకుంటే, అది ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది. అతిగా తినకుండా చూస్తుంది. ఈ రెండు బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. ఇలా వెల్లుల్లి తినడం వల్ల అతిగా తినే అలవాటు కూడా దూరమవుతుంది.



## వర్షాకాలంలో స్పైసీ ఫుడ్స్..






వర్షాకాలం వచ్చిందంటే చాలు.. చాలా మంది స్పైసీ ఫుడ్ తీసుకోవడానికి ఇష్టపడతారు. కానీ, నిజానికి ఇది మంచిదేనా పూర్తి వివరాలు తెలుసుకోండి.


వర్షాకాలంలో స్పైసీ ఫుడ్స్ ఎక్కువగా తింటున్నారా.. ఈ సమస్యలు తప్పవు..

స్పైసీ ఫుడ్ ఆరోగ్యానికి అంత మంచిది కాదని చెబుతారు. మన ఇండియా ఫుడ్‌లో ఉప్పు, పులుపు, కారం ఉండాలనుకుంటాం. ముఖ్యంగా ఘాటైన మసాలా దినుసుల సువాసన వంటకాలకు ప్రత్యేక రుచిని ఇస్తుంది. నాలుకని ఆహ్లాదపరుస్తుంది. ఇండియాలో చాలా మంది మసాలా, కారాన్ని ఎక్కువగా తింటారు. ఇవి ఆరోగ్యానికి అంతమంచిది కాదు. దీని వల్ల నష్టాలు ఏంటో తెలుసుకోండి.

గుండెకి.. గుండె సమస్యలు ఇటీవల కాలంలో చాలా ఎక్కువయ్యాయి. గుండె సమస్యల్ని తగ్గించడానికి మన లైఫ్‌స్టైల్ కీ రోల్ పోషిస్తుంది. హైబీపి, హై కొలెస్ట్రాల్ స్థాయిలు గుండె ఆరోగ్యాన్ని ఎఫెక్ట్ చేస్తాయి. ఇలాంటి కారణాలు ప్రమాదకరమైన గుండెపోటు, స్ట్రోక్స్ ప్రమాదాన్ని పెంచుతాయి. ఉప్పుగా ఉండే ఆహారాలు రక్తపోటుపై ఎఫెక్టివ్ ప్రభావాలను చూపుతాయని అనేక అధ్యయనాలు చూపించినప్పటికీ, మరిన్ని అధ్యయనాలు అవసరం. అలాగే స్పైసీ ఫుడ్స్ కొలెస్ట్రాల్‌కి మంచివని చెబుతారు.

జీవక్రియ.. మీరు తీసుకునే ఆహారాలు జీవక్రియని ఎఫెక్ట్ చేస్తాయి. మీరు తీసుకునే ఫుడ్స్, డ్రింక్స్ శక్తిగా మారుతుంది. మీ మెటబాలిజం ఎంత ఎక్కువైతే అంత ఎక్కువ శక్తి ఉంటుంది. మసాలా ఫుడ్స్ జీవక్రియని పెంచుతాయి. బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తుంది. అదే విధంగా, ఇది రోజంతా కేలరీలను తినడాన్ని తగ్గిస్తుంది. పేగు ఆరోగ్యం.. అయితే, ఉప్పు, స్పైసీ ఫుడ్స్ గట్ హెల్త్‌కి మంచివని చెబుతారు. నిజానికీ, కాలేయంలో చాలా బ్యాక్టీరియా, సూక్ష్మజీవులు ఉంటాయి. సమతుల ఆహారం తీసుకోవడం వల్ల ఇమ్యూనిటీని, జీర్ణక్రియని బ్యాలెన్స్ చేయొచ్చు. స్పైసీ ఫుడ్స్ గట్‌లోని చెడు బ్యాక్టీరియా తగ్గించి మంచి బ్యాక్టీరియాని పెంచుతాయి. నొప్పి నివారిణి.. అవును, స్పైసీ ఫుడ్స్ నొప్పి నివారిణిగా పనిచేస్తాయి. అధ్యయనాల ప్రకారం, స్పైసీ ఫుడ్స్ ఆస్టియో ఆర్థరైటిస్, డయాబెటిస్ ఉన్నవారిలో నొప్పిని తగ్గించేందుకు హెల్ప్ చేస్తాయి. స్పైసీ ఫుడ్స్ తీసుకోవడం ఇష్టమే అయినప్పటికీ, దీని వల్ల ఆరోగ్యానికి అంత మంచిది కాదని గుర్తుంచుకోండి. ఇన్‌ఫ్లమేటరీ ప్రేగు వ్యాధి ఉన్న వారు స్పైసీ ఫుడ్స్ తింటే సమస్యలొస్తాయి. దీని వల్ల గుండెల్లో మంట, అతిసారం, వికారం, కడుపునొప్పి సహా కొన్ని ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయి.

# భర్త మహాశయులకు విజ్ఞప్తి నుంచిమరో పాట



టాలీవుడ్ యాక్టర్ రవితేజ ప్రస్తుతం కిశోర్ తిరుమల దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ చిత్రం భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే నయా టైటిల్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీలో అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, ఖిలాడి ఫేం డింపుల్ హయతి ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ సాంగ్ విడుదల చేయగా మ్యూజిక్ లవర్స్ ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. తాజాగా సెకండ్ సింగిల్ అద్దం ముందు అప్‌డేట్ అందించారు. రవితేజ, డింపుల్ హయతి కాంబోలో రానున్న ఈ సాంగ్ ప్రోమోను డిసెంబర్ 10న సాయంత్రం 6:03 గంటలకు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. రవితేజ, డింపుల్ హయతి సూపర్ కూల్ ట్రాక్‌తో సాంగ్ విజువల్స్ ఉండబోతున్నట్టు తాజా లుక్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 2026 సంక్రాంతి కానుకగా విడుదల కానుండగా.. విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ పక్కా ఫ్యామిలీ టచ్‌తో రవితేజ సినిమా ఉండబోతున్నట్టు గ్లింప్స్ హింట్ ఇచ్చేస్తుంది. టైటిల్ గ్లింప్స్‌లో భక్త మహాశయులకు విజ్ఞప్తి.. ఇవాళ 10 : 30 నిమిషాలకు స్వామి వారి కళ్యాణం. అనంతరం ప్రసాద వితరణ జరుగుతుందంటూ.. పంతులు వాయిస్ ఓవర్‌తో సాగే మాటలతో షురూ అయింది గ్లింప్స్. అనంతరం ఈ అనౌన్స్‌మెంట్ మనలో చాలా మంది చాలా సార్లు వినుంటాం. ఇప్పుడు నాకిది ఎందుకు గుర్తొచ్చిందంటే నా జీవితంలో ఉన్న ఇద్దరు ఆడవాళ్లు నన్ను రెండు ప్రశ్నలు అడిగారు. సమాధానం కోసం చాలా ఆలోచించాను. గూగుల్, ఏఐ, జెమినీ, చాట్ జీపీటీ ఇలా అన్నింటిని అడిగాను. వాటికి పెళ్లి కాకపోవడం వల్ల నన్ను ఇంకా అయోమయానికి గురిచేశాయి అంటూ రవితేజ వాయస్ ఓవర్‌తో సాగుతున్న వీడియో సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.



# 20 నిముషాల పాటు వెంకీ సందడి






దర్శకుడు అనిల్ రావిపూడి

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం మన శంకర వర ప్రసాద్ గారు. 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెంకటేశ్ కామియో రోల్ చేస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీలో వెంకీ, చిరు పాటకు సంబంధించిన వార్తతో సినిమాపై అంచనాలు పెరిగి పోతున్నాయి. ఈ చిత్రంలో వెంకటేశ్ ఎంతసేపు కనిపించబోతున్నాడనే దానిపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాన్ని షేర్ చేశాడు అనిల్ రావిపూడి. వెంకటేశ్ ఇందులో సుమారు 20 నిమిషాలు కనిపిస్తాడని చెప్పాడు. అంతేకాదు క్లైమాక్స్‌లో చిరంజీవి, వెంకటేశ్ మధ్య వచ్చే సన్నివేశాలు చాలా ఎంటర్‌టైనింగ్‌గా సాగుతాయని క్లారిటీ ఇచ్చేశాడు. ఈ కామెంట్స్‌తో మూవీ లవర్స్‌కు ఫుల్ మీల్స్ వినోదాన్ని గ్యారంటీ అని చెప్పకనే చెబుతున్నాడు అనిల్ రావిపూడి. ఇప్పటికే మన శంకర వర ప్రసాద్ గారు నుంచి రిలీజ్ చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతుండగా.. శశిరేఖ సాంగ్ కూడా మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రంలో వీటీవీ గణేశ్, కేథరిన్ థ్రెసా, హర్షవర్ధన్, రేవంత్ భీమల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వెంకటేశ్ ఎక్స్‌టెండెడ్ క్యామియో పాత్ర మరింత హైలైట్ కానుందని తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి వెల్లడించారు. ఓ తాజా ఇంటర్వ్యూలో మాట్లాడిన అనిల్ రావిపూడి, వెంకటేష్ పాత్ర చాలా ఆసక్తికరంగా ఉంటుందని, కేవలం గెస్ట్ అప్పియరెన్స్ మాత్రమే కాకుండా 20 నిమిషాలపాటు ప్రేక్షకులను పూర్తిగా ఎంటర్‌టైన్ చేస్తాడని స్పష్టంచేశారు. ఇటీవల వెంకటేష్ ఒక పాట షూట్ కూడా పూర్తి చేశారు. వెంకీ ఎంట్రీతో సినిమా హాస్యభరిత వాతావరణం మరింత పెరిగేలా ఉన్నట్లు తెలుస్తోంది. ఇద్దరు స్టార్లు కలిసి కనిపించడం చాలా అరుదుగా జరిగే విషయం కావడంతో, ఈ కాంబినేషన్ స్క్రీన్‌పై సూపర్ ఎనర్జీ క్రియేట్ చేయనుంది. చాలా రోజుల తర్వాత మళ్లీ పూర్తిస్థాయి కామెడీ సినిమాతో వస్తున్నందుకు చిరంజీవి కూడా ఉత్సాహంగా కనిపిస్తున్నారు. చిరంజీవి కుమార్తె సుస్మిత కొణిదెల, సాహు గారపాటి సంయుక్తంగా ఈ భారీ

# రాజాసాబ్‌కు రిలీజ్ కష్టాలు లేవు




పీపుల్ మీడియా అధినేత విశ్వప్రసాద్

బాలకృష్ణ 'అఖండ 2' సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూడగా, ఆ సినిమా అనూహ్యంగా నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈ పరిస్థితుల్లో, ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' సినిమా కూడా ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటుందేమో అన్న ఆందోళన సోషల్ మీడియాలో వ్యక్తమవుతోంది. ఎందుకంటే ఈ సినిమా గత ఏడాది నుంచి వాయిదాలు పడుతూ వస్తోంది. కొద్ది రోజుల క్రితం ఢిల్లీకి చెందిన ఎ÷ఎజ ఎంట్టంల్గ÷నె్మంట్ సంస్థ, 'రాజాసాబ్'లో తాము పెట్టిన 218 కోట్ల పెట్టుబడికి సంబంధించిన ఒప్పందాలు ఉల్లంఘించబడ్డాయంటూ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నిర్మాణ సంస్థ ప్రాజెక్టును నిర్దిష్ట టైమ్‌లైన్‌లో పూర్తి చేయలేదని వారు ఆరోపించారు. ఆ వివాదం అప్పటికి సద్దుమణిగినా, ఇప్పుడు అఖండ 2 సమస్యలతో మళ్లీ 'రాజాసాబ్' రిలీజ్‌పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ తాజాగా ఓ ఈవెంట్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. రాజాసాబ్ కోసం బయట నుంచి తీసుకున్న పెట్టుబడులన్నీ క్లియర్ చేశాం. అవి వేరే నిధుల ద్వారా పూర్తి చేశాం. కొద్దిపాటి వడ్డీలు మాత్రమే మిగిలాయి. సినిమా బిజినెస్ జరిగే సమయానికి అవి కూడా క్లియర్ అవుతాయి. 'రాజాసాబ్' సంక్రాంతికి ఎటువంటి సందేహం లేకుండా రిలీజ్ అవుతుంది,' అని అన్నారు.

సినిమాల రిలీజ్‌కు చివరి నిమిషంలో అడ్డంకులు సృష్టించడం వల్ల బయ్యర్లు, ఎగ్జిబిటర్లు, నిర్మాతలు, టెక్నీషియన్స్ మొత్తం వేలాది కుటుంబాలు నష్టంలో పడుతాయి. భవిష్యత్తులో థర్డ్ పార్టీ వ్యక్తులు ఇలాంటి అంతరాయాలు కలిగించకుండా కఠినమైన చట్టపరమైన మార్గదర్శకాలు అవసరం అని స్పష్టం చేశారు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న 'రాజాసాబ్'ను దర్శకుడు మారుతి తెరకెక్కిస్తుండగా, ప్రభాస్ కొత్త అవతారంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. నిర్మాత

# అకండ-2కు తొలగిన అడ్డంకులు

12న విడుదలకు మార్గం సుగమం:

తమ్మారెడ్డి వ్యాఖ్య

బాలకృష్ణ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తోన్న చిత్రం 'అఖండ 2' ఆర్థిక వ్యవహారల కారణంగా వల్ల చివరి నిమిషంలో వాయిదా పడింది. ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు ఎప్పుడు వస్తుందా అని అందరూ ఆసక్తిగా ఉన్నారు. తాజాగా ఈ సినిమా ఇష్యూ క్లియర్ అయిందని టాలీవుడ్ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. డిసెంబర్ 12న 'అఖండ 2' విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. ఈ సంవత్సరంలో 'హరిహరవీరమల్లు', 'అఖండ 2' విడుదల విషయంలో ఇబ్బందులు వచ్చాయి. నిర్మాతలకు గతంలో ఉన్న ఆర్థికపరమైన కమిట్‌మెంట్‌ల కారణంగా ఇవి తలెత్తాయి. 'హరిహర వీరమల్లు' ఇష్యూ క్లియర్ కాగానే విడుదలైంది. ఇప్పుడు 'అఖండ 2' ఇష్యూ కూడా క్లియర్ అయింది. నా అంచనా ప్రకారం డిసెంబర్ 12న విడుదలయ్యే అవకాశం ఉంది. అందరూ దీనికోసం ఎదురుచూస్తున్నారు కాబట్టి సాధ్యమైనంత త్వరగా విడుదల చేస్తారు' అని అన్నారు. 'సినిమా విడుదల ఆలస్యమైనంత మాత్రాన దాని ఫలితంపై ప్రభావం పడదు. దానికి వచ్చే ఓపెనింగ్స్ అలానే ఉంటాయి. కాకపోతే ముందు చెప్పిన తేదీకే విడుదలైతే ఆ రోజు కోసం అందరూ సిద్ధంగా ఉంటారు కాబట్టి రెవెన్యూ విషయంలో కొంచెం వ్యత్యాసం ఉంటుందంతే. రూ.3 నుంచి రూ.4 కోట్లు తేడా రావొచ్చంతే. పెద్ద సినిమాలు బాగున్నా, బాలేకపోయినా వాటికి వచ్చే రెవెన్యూ మొదటి మూడు రోజుల్లోనే వచ్చేస్తుందని తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. డిసెంబర్ 12న ఈ సినిమా విడుదల కానున్నట్లు వార్తలు జోరందుకోవడంతో.. పలు ప్రాంతాల్లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. ఓవర్సీస్‌లోనూ 'అఖండ 2' విడుదల కానున్న విషయం తెలిసిందే. తాజాగా ఆస్ట్రేలియాలో ఈ సినిమా బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. దీంతో మేకర్స్ ఈ తేదీని త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం




# మీరు ఊహించని మరో చీకటి ప్రపంచం

మరో హారర్ మూవీ ఈషా ట్రైలర్ విడుదల

ఇటీవలే లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించారు బన్నీవాస్, వంశీ నందిపాటి. ఈ కాంబో తాజాగా 'ఈషా' పేరుతో ఓ హారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతుంది. రాజు వెడ్స్ రాంబాయి ఫేం అఖిల్‌రాజ్‌తోపాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ మూవీలో హెబ్బాపటేల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్నిడిసెంబర్ 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వం వహించిన ఈ మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. ఈ ట్రైలర్‌ను గమనిస్తే.. ఇప్పటి వరకు వచ్చిన రెగ్యులర్ హారర్ థ్రిల్లర్ జానర్‌లో ఇదొక ఆసక్తికరమైన పాయింట్‌తో అల్లుకున్న భయపెట్టే కథ అనిపిస్తుంది. సినిమా రెగ్యులర్ హారర్ ఫార్ములాకు భిన్నంగా ఉండేలా కనిపిస్తుంది. మీరు ఊహించని చీకటి ప్రపంచం మరొకటి ఉంది అని ట్రైలర్ ఆసక్తికరంగా మొదలవుతుంది. ఈ ట్రైలర్‌ను చూస్తుంటే ప్రేక్షకులు ఉలిక్కిపడే ట్విస్ట్‌లు పుష్కలంగా ఉన్నాయని పిస్తుంది. దెయ్యాలు, ఆత్మలు లేవని బలంగా నమ్మే స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎక్స్ పోజ్ చేయడానికి బయలుదేరిన వీరికి, బాబ్లా పృథ్వీరాజ్ రూపంలో ఒక సవాలు ఎదురవుతుంది. 'ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..' అంటూ ఆయన విసిరే ఛాలెంజ్ తో వీరు ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడతారు. సైన్స్‌కు, అతీంద్రియ శక్తులకు మధ్య జరిగే క్లాష్ దీన్ని ఆసక్తికరంగా మలిచారు. ట్రైలర్‌లోని విజువల్స్ చాలా వరకు బ్లూ అండ్ డార్క్ థీమ్‌లో సాగాయి. ముఖ్యంగా ఆ పాడుబడిన బంగ్లా, అక్కడ నేల మీద వేసి ఉన్న యంత్రాలు, క్షుద్ర పూజల సెటప్ సినిమాలోని మూడ్ ని ఎలివేట్ చేశాయి. కెమెరామెన్ సంతోష్ లైటింగ్ వాడిన విధానం, దానికి ఆర్ఆర్ ధృవన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తోడై కొన్ని చోట్ల ఉలిక్కిపడేలా చేశాయి. సౌండ్ డిజైన్ హార్రర్ సినిమాలకు ఎంత ముఖ్యమో ఈ సినిమా సౌండ్ డిజైనింగ్ ఎగ్జాంపుల్‌గా నిలుస్తుందేమో అనిపిస్తుంది. డిసెంబర్ 12న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది.



Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.